

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చిత్రంలో కలెక్టర్ శ్రీదేవసేన, ప్రజాప్రతినిధులు రాజయ్య, వెంకటేశ్వర్లు, పద్మ, దయాకర్‌రావు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

ఈనాడు జనగామ

ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

పనితీరు మార్చుకోండి!

■ జిల్లా స్థాయి సమీక్షలో అధికారులపై ఉప ముఖ్యమంత్రి శ్రీహరి ఆగ్రహం

■ మిషన్ భగీరథ, దేవాదుల పనుల పురోగతిపై అసంతృప్తి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ అధికారులు తమ పని తీరును మార్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం దేవాదుల, మిషన్ భగీరథ పథకాలపై సమీక్ష జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఏం సమాధానం ఇస్తారని అధికారులను నిలదీశారు. సమీక్షలు జరిగిన ప్రతిసారి గడువులను పెంచుకుంటూ పోతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఏ మండలంలో ఏ మేర పనులు పూర్తయ్యాయో సమాచారం లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. పనులపై మహిళా ఏఈలను అడగగా. . వారు చకచకా చెప్పారు. కొత్తవారైనా బాగా పనిచేస్తున్నారని శ్రీహరి కితాబిచ్చారు. కొత్త ఏఈలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి మరింత రాటుదేల్చాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈకి సూచించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ముందుకు వెళ్లినప్పుడే సరైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.

4, 5 నెలల్లో అన్ని జలాశయాలు నింపాలి

మరో 4, 5 నెలల్లో జిల్లా పరిధిలోని అన్ని జలాశయాలను గోదావరి నీటితో నింపాలని దేవాదుల అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. అన్ని నిండాక రెండో పంటకు విడుదల చేయాలన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న దృష్ట్యా ఈ సీజన్‌లో పంటలకు నీరివ్వడం సాధ్యం కాదని అన్నారు. ఈ విషయంలో రైతులు సహకరించాలన్నారు. నాలుగు మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని అన్నారు. ఇటీవల ఒకటి మరమ్మతుకు గురికాగా దాన్ని బాగు చేయించేందుకు 20 రోజుల సమయం మిగతా 2లో...

నైపుణ్యాభివృద్ధిరస్తు!

☛ వరంగల్‌లో త్వరలో టాస్క్ ప్రాంతీయ కార్యాలయం

☛ వివరాలు సేకరిస్తున్న ప్రతినిధులు

ఈనాడు వరంగల్



నిరుద్యోగులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. అలాగని ఉద్యోగ ఖాళీలు లేవా అంటే చాలానే ఉన్నాయి. లేనిదల్లా నైపుణ్యమే. ఇంజినీరింగ్, ఫార్మా, జనరల్ డిగ్రీ, మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసి ఉత్తీర్ణులైన వారు ఏటా లక్షల్లో బయటికొస్తున్నా.. ఉద్యోగం పొందుతున్న వారు మాత్రం వేలల్లోనే. అదనపు అర్హతలు సంపాదించలేక చాలీచాలని జీతంతో ఏదో ఒక కొలువులో స్థిర పడిపోతున్నారు. ఇలాంటి యువతీయువకులను మెరికల్లా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్' (టాస్క్) ఏర్పాటు చేసింది. రెండేళ్ల క్రితం దీనికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 588 కళాశాలలతో 'టాస్క్' ఒప్పందం కుదుర్చుకొని శిక్షణ ఇస్తోంది. ఇప్పటి వరకు 109303 మంది తర్ఫీదు పొందారు. ఎంతో మంది (మిగతా 2లో)

జిల్లాల వ్యాప్తంగా టాస్క్ ఒప్పందం చేసుకున్న కళాశాలల వివరాలు

జిల్లా	వరంగల్ అర్బన్	వరంగల్ రూరల్	మహబూబాబాద్	జయశంకర్	జనగామ
కళాశాలలు	38	9	4	4	7



కూలిన రామప్ప ఆలయ గోడ

వివరాలు ప్రధాన పత్రికలో...

సందేహమేదైనా సమాధానం లభ్యం..!

మధ్య పత్రంలో...

డీసీఈబీ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

వివరాలు 15లో..

నైపుణ్యమైన విద్యతో ఉజ్వల భవిష్యత్తు

వివరాలు 15లో..

వరుణుడా వందనం!

● జోరుగా వానలు

● ఖరీఫ్ పంటలకు ఊపిరి

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే

ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు జలకళను మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగాలు సంపాదించారు. విద్యార్థులకే కాదు, ఫ్యాకల్టీకీ మెలకువలపై శిక్షణ ఇస్తున్నారు. వరంగల్‌లోనూ త్వరలో 'టాస్క్' ప్రాంతీయ కార్యాలయం రాబోతోంది.

సంస్థల అభిప్రాయం తీసుకొని..

ప్రస్తుతం టాస్క్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. ఇప్పటికే ఎన్నో ఐటీ కంపెనీలతో ఒప్పందం చేసుకొని యువతలో స్కిల్స్ పెంచడానికి కృషి చేస్తున్నారు.

నైపుణ్యాభివృద్ధిరస్తు!

వరంగల్ అర్బన్, రూరల్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్ జిల్లాల్లో పలు కళాశాలలను ఎంపిక చేసి శిక్షణ మొదలుపెట్టారు. మరింత మందిని సుశిక్షితులుగా తీర్చిదిద్దడానికి వరంగల్ నగరంలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన టాస్క్ సీఈవో సుజీవ్ నయర్ శనివారం హరిత హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధుల నుంచి మొదలుపెడితే సెక్యూరిటీ ఏజెన్సీల వరకు ఆయా ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ఏ ఏ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి? ఎలాంటి నిపుణులు ఎక్కువగా అవసరం? అనే వివరాలను 'టాస్క్' ప్రతినిధులు నమోదు చేసుకున్నారు.

పరిశ్రమలకు పంపుతూ...

● విద్యార్థులు కోర్సు పూర్తిచేసే నాటికి ఉద్యోగానికి కావాల్సిన పూర్తి నైపుణ్యం ఉండాలనేదే 'టాస్క్' లక్ష్యం. దానికి అనుగుణంగానే కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు అనేక ఐటీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

● శిక్షణలో భాగంగా ఒక ఇంజినీరింగ్ విద్యార్థులకే దాదాపు 50 రకాల నైపుణ్యాలను నేర్పిస్తారు.

● గ్రాడ్యుయేషన్‌లో 17 రకాల నైపుణ్యాలను బోధిస్తారు.

● విద్యార్థులు చాకుల్లా కావాలంటే వారికి బోధించే అధ్యాపకులు చురుగ్గా ఉండాలి. కానీ చాలా కళాశాలల్లో ఫ్యాకల్టీ సరిగా ఉండక, ఆ ప్రభావం విద్యార్థులపై పడుతుంది. అందుకే 'టాస్క్' అధ్యాపకులకూ 19 అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు.

● ఉద్యోగాలకే కాకుండా, పరిశ్రమల స్థాపనకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు 'టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం' ద్వారా ఎంతో మందిని తీర్చిదిద్దుతున్నారు.

● టాస్క్ మరింత మంది యువతకు చేరువ కావడానికి ఇప్పటికే ఒక యాప్‌ను విడుదల చేశారు. దీని ద్వారా అనేక విషయాలు తెలుసుకోవచ్చు. ఏఏ కళాశాలల్లో ట్రైనింగ్ క్యాలెండర్ వివరాలు, ఎన్నో ప్రయోజనాలు పొందడానికి వీలుంది.

మరో రెండు నెలల్లో : సుజీవ్ నాయర్, 'టాస్క్' సీఈవో

వరంగల్‌లో 'టాస్క్' ప్రాంతీయ కార్యాలయాన్ని మరో రెండు నెలల్లో ఏర్పాటు చేయనున్నాం. ప్రస్తుతం వివిధ పారిశ్రామిక వర్గాలు, నిపుణులను ఆహ్వానించాం. వారు ఇక్కడ ఎలాంటి నైపుణ్యాలు కావాలో వెల్లడించారు. త్వరలో విద్యార్థులతో మళ్లీ నగరంలో భారీ సమావేశం ఏర్పాటుచేస్తాం. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకే ప్రాధాన్యం దక్కేలా తగిన శిక్షణ ఇప్పిస్తాం.

వరుణుడా వందనం!

(మొదటిపేజీ తరువాయి)

సంతరించుకొని మత్తళ్లు పోస్తున్నాయి. మధ్యతరహా జలాశయాలైన పాకాల, రామప్ప, లక్నవరం, గణపసముద్రం, మల్లూరువాగు నిండు కుండల్లా మారాయి. ఐదు జిల్లాల్లో 5970 చెరువులకు గాను సుమారు 1000 వరకు నిండినట్లు నీటి పారుదల శాఖ ఎస్‌ఈ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. బలహీనంగా ఉన్న కట్టలకు మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. ఇంజినీర్లను అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించాలని కోరామన్నారు.

రైతుల్లో ఆనందం..: 50 రోజుల నుంచి దోబూచులాడుతున్న వాన ఎండుతున్న పంటలకు ఊపిరి పోసింది. ఇక ఖరీఫ్ పంటలకు ఢోకా లేదని భరోసా కల్పించింది. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వరినాట్లను ముమ్మరం చేశారు. మొదటి వారంలోనే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా.. వర్షం లేక పోవడంతో చాలా ప్రాంతాల్లో వేయలేదు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా మారడంతో అన్నదాతలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

జాగ్రత్తలు అవసరం.. : జోరుగా వర్షాలు కురుస్తున్నందున చాలా ప్రాంతాల్లో పత్తి, వరి, మొక్కజొన్న పంటలలో వరదనీరు నీరు నిలిచి ఉండే అవకాశం ఉంది. ఇలాంటి ప్రాంతాలను గుర్తించి వెంటనే నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ పి. రఘురాంరెడ్డి రైతులకు సూచించారు. పత్తి పూత, కాయ దశలో ఉన్నందున వానలు ఆగిన తరువాత వెంటనే సిఫారసుల మేరకు ఎరువులను వేయాలన్నారు. ముదిరిన వరినారుంటే తలలను తుంచి దగ్గర దగ్గరగా నాట్లు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న, పప్పుధాన్యాల పంటలకు అధికారుల సూచనల మేరకు ఎరువులను వేసుకోవాలన్నారు.

సీపీఎస్ రద్దు కోసం పోరాటం

వెంకటాపురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల పింఛను హక్కుల్ని కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యోగులు సమష్టిగా సమరశంఖం పూరించాలని టీఎస్‌బీసీఎల్ (బెవరేజస్) కార్పొరేషన్ ఛైర్మన్, టీఎన్‌జీవోస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.దేవిప్రసాద్‌రావు, టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కిందిస్థాయి ఉద్యోగుల జీతాల పెంపు మొదలు అనేక సమస్యలను ఐక్య ఉద్యమాలతో సాధించుకున్నామన్నారు. దశాబ్దాల కాలంగా చేసిన పోరాటాలతో సాధించుకున్న పెన్షన్ హక్కుల్ని కొల్లగొట్టడంలో భాగంగానే భాజపా, కాంగ్రెసు పాలకులు నూతన పింఛను విధానాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. నేడు బిల్లును ఆమోదించేందుకు భాజపా సిద్ధంగా ఉండగా కాంగ్రెసు ఆమోదం తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. చట్టరూపంగా పార్లమెంటులో ప్రవేశపెట్టే క్రమంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండుతో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులను అఖిల భారత సమాఖ్య ద్వారా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. సీపీఎస్‌ను ప్రవేశపెట్టిన రోజైన సెప్టెంబరు 1వ తేదీన బ్లాక్‌డేగా ఉద్యోగులు పాటించాలని పిలుపునిచ్చారు.

బేవరేజెస్ ఛైర్మన్‌కు ఘన సన్మానం: బేవరేజెస్ ఛైర్మన్ హోదాలో తొలిసారి జిల్లాకు వచ్చిన జి.దేవిప్రసాద్‌రావును ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్‌జీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి సంఘాల బాధ్యులు పాల్గొని శాలువాతో సత్కరించారు.

ఏటూరునాగారంలో...

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛన్ రద్దుకు ఉద్యోగులంతా కలిసి ఉద్యమిద్దామని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం రాష్ట్ర నేతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సందర్శించిన అనంతరం ఏటూరునాగారం వచ్చి స్థానిక టీఎన్‌జీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్య వలన రాష్ట్రంలో 1 సెప్టెంబర్ 2004 నుంచి నియామకమైన ఉద్యోగులు పింఛన్ హక్కును కోల్పోయారని ధ్వజమెత్తారు. బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ జి.దేవీప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి చరిత్రలో భాగమైన ఘనత తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చక్రాధర్‌రావు, ఈఈ కోటిరెడ్డి, డీటీడీవో మంకిడి ఎర్రయ్య, ఏవో టీవీఆర్డీ.స్వామి, అకౌంట్స్ మేనేజర్ లాల్, రాష్ట్ర నేతలు మామిండ్ల రాజేందర్‌రెడ్డి, కె.రాజేష్‌కుమార్, బి.రాములునాయక్, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.



బొగత జలపాతంలో మొక్క నాటుతున్న దేవీప్రసాద్, ఐటీడీఏ పీవో తదితరులు

పనితీరు మార్చుకోండి!

(మొదటిపేజీ తరువాయి)

పట్టిందన్నారు. ఆ లోపు చాలా నీటిని తోడలేకపోయామన్నారు. దేవాదుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో రైతులకు వీలైనంత ఎక్కువ పరిహారం అందేలా చూడాలని జేసీకి సూచించారు. పాలకుర్తి, చెన్నూరు, ఉప్పుగల్లు జలాశయాల పనులు చాలా మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. త్వరగా చేయకపోతే వీటికి సంబంధించిన ఏజెన్సీలకు నోటీసులు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత కరవు మండలమైన బచ్చన్నపేటలలో ఒక్క రిజర్వాయర్ లేదన్నారు. దీనిపై నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావును కోరగా రిజర్వాయర్‌ను మంజూరు చేస్తామని చెప్పారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసేకరణ తదితర పనులను పూర్తిచేయాలని అన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మ, ఎమ్మెల్యేలు యాదగిరిరెడ్డి , ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, గిరిజన సహకార సొసైటీ ఛైర్మన్ మోహన్‌గాంధీనాయక్, కలెక్టర్ శ్రీదేవసేన, జేసీ వనజాదేవి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, దేవాదుల చీఫ్ ఇంజినీర్ బంగారయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈకి సంజాయిషీ నోటీసులు : విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జనగామ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అనిల్‌కు సంజాయిషీ నోటీసులు జారీ చేయాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కలెక్టర్ శ్రీదేవసేనను ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహించడంతో పాటు సమీక్షకు సరైన సమాచారంతో రాక పోవడంతో కడియం.. తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరుద్యోగ యువతకు టాస్క్ అండ



మాట్లాడుతున్న టాస్క్ సీఈవో సుజీర్‌నాయర్

❐ అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులతో భేటీ
❐ హాజరైన సీఈవో సుజీర్‌నాయర్

జులైవాడ, న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు టాస్క్ అండగా ఉంటుందని సీఈవో సుజీర్‌నాయర్ అన్నారు. శనివారం హన్మకొండలోని హరిత హోటల్‌లో స్థానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అధ్యక్షతన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్) ప్రతినిధులు నగరంలోని వివిధ వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలురకాల అంశాలపై చర్చించారు. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం వరంగల్‌లో ఉందని, హైదరాబాద్ నుంచి విదేశాల వరకు అన్ని కంపెనీలలో వరంగల్‌కు చెందిన వారున్నారన్నారు. దానికి అనుగుణంగా వరంగల్‌లో నిరుద్యోగులకు నైపుణ్యంపై శిక్షణ ఇచ్చి పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం పలకాలని చర్చించారు. టాస్క్ సీఈవో సుజీర్‌నయర్ మాట్లాడుతూ.. త్వరలో వరంగల్‌లో నిరుద్యోగులకు టాస్క్ ఆధ్వర్యంలో ప్రాంతీయ నైపుణ్యం శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణలో నిరుద్యోగులకు వివిధ కంపెనీలకు కావలసిన విషయాలపై నైపుణ్యాన్ని అందజేయుటకు ఇక్కడ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అనుమతిచ్చారన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ కేంద్రంగా అనేక పరిశ్రమలు స్థాపించారని వాటికి ఇప్పటి నుంచే యువతను సిద్ధం చేసి నగరాన్ని నిరుద్యోగులు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధులు సూర్యప్రకాశ్, రమేష్‌గౌడ్, సుధీర్, రామకృష్ణ డీఆర్‌డీఏ ప్రతినిధులు డీ.రాము(పీడీ, డీఆర్‌డీఏ), శ్రీనివాస్(మేనేజర్, డీఆర్‌డీఏ), రుషికేష్(జీఎం, ఇండస్ట్రీస్), మనోరంజన్ (జిల్లా యువజన హాస్టల్ కోఆర్డినేటర్) జిల్లాలోని వివిధ కంపెనీ, వ్యాపారాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు

ఆంగ్ల పాఠ్య పుస్తకంపై సదస్సు



అధ్యాపకులతో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఆచార్య దామోదర్‌రావు

విద్యానగర్, న్యూస్‌టుడే, హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం సహకారంతో డిగ్రీ నూతన ఆంగ్ల పాఠ్య పుస్తకంపై ప్రిన్సిపల్ డాక్టర్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న పాఠ్య పుస్తక సంపాదకులు, కేయూ ఆచార్యులు డాక్టర్ వి.శ్రీనివాస్, కె.దామోదర్‌రావు విద్యార్థులకు అవసరమైన ఆంగ్ల భాష నైపుణ్యాలు, సాహిత్య విలువలు, సమకాలీన అంశాలపై అధ్యాపకులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల విభాగం శాఖాధిపతి ఎస్.విష్ణుచరణ్, అధ్యాపకులు డాక్టర్ ఇ.శ్రీనివాసరావు, గోవర్ధన్, డాక్టర్ టీఎస్.ప్రవీణ్ కుమార్, ఉమ్మడి జిల్లా నుంచి ఆంగ్ల అధ్యాపకులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో మారిన కబడ్డీ వేదిక



కాజీపేట కమ్యూనిటీ భవనంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

కాజీపేట న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియంలో రూరల్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేడియంలో నిర్వహిస్తున్న 2వ జిల్లా స్థాయి క్రీడలకు వర్షం అంతరాయం కలిగించింది. 14, 17, 19, 23 సంవత్సరాలలోపు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. శనివారం ఉదయం జరిగిన పోటీలను ఉమెన్ ఒలింపిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ రుక్మిణీ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారికి స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చారు. పోటీలు ప్రారంభమైన గంట సేపటికి వర్షం రావడంతో కబడ్డీ పోటీలను కమ్యూనిటీ భవనంలో నిర్వహించారు. సుద్ద ముక్కతో గీతలు గీసి కబడ్డీ ఆడించారు. దీంతో అవుట్ డోర్ కబడ్డీ కాస్త ఇండోర్ స్టేడియం ఆటగా మారింది. ఖోఖో పోటీలను కూడా కమ్యూనిటీ భవనంలోనే నిర్వహించారు. ఒలింపిక్స్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రాము పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 26, 27వ తేదీలలో జరిగే రూరల్ రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపుతామని నిర్వాహకులు రాము తెలిపారు.

ఉద్యోగ భద్రత ఏది?



మాట్లాడుతున్న శ్రీధర్‌లోథ్

సుబేదారి, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయలలో పని చేస్తున్న కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించిన తర్వాతేనే నూతన అధ్యాపకుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌లోథ్ అన్నారు. శనివారం వరంగల్ అర్బన్ జిల్లా సుబేదారి ఆర్ట్స్ కళాశాలలో కాంట్రాక్టు తాత్కాలిక అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ లోథ్ మాట్లాడుతూ.. కొన్నేళ్ల నుంచి కాంట్రాక్టు, తాత్కాలిక అధ్యాపకులుగా చాలీచాలని వేతనంతో పని చేస్తున్నారన్నారు. వీరి సర్వీస్‌ను క్రమబద్ధీకరించకుండా నూతన పోస్టులను నోటిఫికేషన్ ఇస్తే అడ్డుకుంటామన్నారు. ఒప్పంద అధ్యాపకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించేందుకు ఉన్నత స్థాయి కమిటీ వేశారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఒప్పంద అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు కనకయ్య, రాజ్‌కుమార్, లింగయ్య, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదిక వాయిదా

నర్మెట్ట, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో నిర్వహించాల్సిన పదో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక వాయిదా పడింది. ఉపాధి హామీ పీడీ హాజరుకాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు, తిరిగి 21వ తేదీన నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఏపీడీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ పద్మ, ఏపీవో రాజకరుణ, ఈసీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వధువు కుటుంబానికి సాయం

నర్మెట్ట, న్యూస్‌టుడే: నర్మెట్ట మండలం హన్మంతాపూర్ గ్రామానికి చెందిన రాయరపు లక్ష్మీ-ఎల్లయ్య దంపతుల కుమార్తె వివాహానికి సామాజిక సేవా కార్యకర్త ముక్కెర తిరుపతిరెడ్డి శనివారం పుస్తె మట్టెలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి నర్సయ్య, ఇరుగు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం!

✶ దోమల స్వైర విహారం ✶ ప్రబలుతున్న వ్యాధులు



గ్రామ చౌరస్తాలో మురుగు

నర్మెట్ట, న్యూస్‌టుడే: నర్మెట్ట మండలం వెల్దండలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. పల్లెలు పలు వీధులు బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు స్వైర విహారం చేస్తుండడంతో పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు. పేరుకు పెద్ద గ్రామ పంచాయతీ అయినా పలు వీధుల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. పంచాయతీలో సమగ్రసర్వే లెక్కల ప్రకారం 10 మంది వార్డుల్లో 3,331 జనాభా ఉంది. గ్రామ 7, 8 వార్డులో మురుగు రోడ్డుపై నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. 1, 2 వార్డులో నేటికీ క్లోరినేషన్ పనులు మొదలు పెట్టలేదు. కాలనీ రోడ్లకు ఇరువైపుల గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక వాటర్ ట్యాంకుల్లో ఒక్కసారి కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇప్పటికైనా క్లోరినేషన్‌తో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామానికి చెందిన చేర్యాల ఆంజనేయులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రోజుల తరబడి మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామ పంచాయితీకి పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. నీల సురేశ్ మాట్లాడుతూ చెత్తచెదారం పెరుకుపోవడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందాయన్నారు. పలువురు జ్వరాల బారిన పడినట్లు తెలిపారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరామన్నారు. అయినా పనులు చేపట్టలేదని తెలిపారు.

సినిమాలు

జనగామటౌన్:

కృష్ణ: **జయ జానకి నాయక**

దేవి: **ఫిదా**

ఆసుపత్రి సమాచారం

జనగామటౌన్, న్యూస్‌టుడే: * ఓపీ వేళలు: ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం గం.2.00 వరకు * అత్యవసర సేవలు: 24 గంటలు అందుబాటులో ఉంటాయి * ఆసుపత్రి ఫోన్ నెం.08716-224108 * ఆసుపత్రి అత్యవసర విభాగం ఫోన్ నెం:08716-223108 * వివిధ విభాగాల్లో అందుబాటులో ఉండే వైద్యులు: స్త్రీ వైద్య నిపుణులు: డాక్టర్ బి. ఛాయాదేవి, స్వప్న, స్వప్నరాథోడ్, విజేత * చిన్న పిల్లల విభాగం: డాక్టర్ శ్రీనివాస్ * చెవి, ముక్కు, గొంతు విభాగం: డాక్టర్ ఎస్.మహేశ్‌కుమార్ * ఎముకల చికిత్స విభాగం: డాక్టర్ బాలాజీ * జనరల్ సర్జన్ విభాగం: డాక్టర్ ఆర్.విద్యాసాగర్ * మత్తు(అనెస్తీషియా) విభాగం: డాక్టర్ స్రవంతి, పాథలాజిస్ట్ విభాగం: డాక్టర్ సుంకరి నరేశ్ * దంత విభాగం: డాక్టర్ ఎస్.ప్రవీణ్ * సాధారణ చికిత్సల విభాగం: డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ పూర్ణ చందర్ * డ్యూటీ డాక్టర్ వివరాలు: ఆసుపత్రిలో నేడు డాక్టర్ బాలాజీ 24 గంటల పాటు డ్యూటీ డాక్టర్‌గా అందుబాటులో ఉంటారు.

ఉప ముఖ్యమంత్రికి వినతి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష అనంతరం ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 12 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో విధులు నిర్వర్తిస్తున్నామని, సమస్యలు తీర్చాలని కోరారు. సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీని వర్తింపచేయాలని, కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఆరోగ్య బీమా, ఆరోగ్య కార్డులను ఇవ్వాలని కోరారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

జనగామ టౌన్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానికంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరసన శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. స్థానిక తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. డివిజన్ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్సింగ నర్సయ్య, నాయకులు జి.వీరన్న, స్వాములు, ఎర్ర ఇసాక్, మనోహర్ పాల్గొన్నారు.

నేడు స్వర్ణామృతప్రాశన మందు పంపిణీ

బాణాపురం(జనగామ టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని బాణాపురం వెంకటేశ్వరాలయంలో నేడు నాలుగో రోజు శిశువుల నుంచి 16 సంవత్సరాల పిల్లలకు స్వర్ణామృతప్రాశన మందును పంపిణీ చేయనున్నట్లు వికాస తరంగిణి సభ్యులు ఒక ప్రకటలో తెలిపారు. చిన్నజీయర్‌స్వామి ఆదేశాల మేరకు శంషాబాద్ ముచ్చింతల్ స్వామి ఆశ్రమంలోని జిమ్స్ ఆధ్వర్యంలో ఈ మందును పంపిణీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. పిల్లలకు రోగనిరోధక శక్తి పెంపుకు, స్మరణ, గ్రహణ, జ్ఞాపకశక్తుల వృద్ధికి ఈ మందు దోహద పడుతుందని తెలిపారు. ఆలయంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మందు పంపిణీ ఉంటుందని వారు పేర్కొన్నారు.

విద్యతోపాటు నైతిక విలువలు ముఖ్యం

లింగాపూర్(మద్దూరు), న్యూస్‌టుడే: విద్యతోపాటు విద్యార్థులకు నైతిక విలువల ప్రాధాన్యాన్ని తెలియజేయాలని సర్పంచులు సందిటి లక్ష్మి, కొయ్యడ బీమయ్య అన్నారు. లింగాపూర్, కొండాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్య, నైతిక విలువల ప్రాధాన్యాన్ని సర్పంచులు వివరించారు. అంతకు ముందు గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గద్దల జ్యోతి, విజయ, గీత, ఏఎన్‌ఎం రత్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

కొమురవెల్లి(చేర్యాల), న్యూస్‌టుడే: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని కౌండిన్య సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న జయంతి వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కొమురవెల్లిలో సంఘం జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింహులు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు మేర్గు కృష్ణ, గౌరవ అధ్యక్షుడు పుల్లం భిక్షపతి, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి కొయ్యడ శ్రీనివాస్, గురువయ్య, వెంకటేశ్, యువజన సంఘం అధ్యక్షుడు బుడిగె రమేశ్, స్వామి, రాజు, కనకరాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

'తెరాసది అధికార దుర్వినియోగం'

మద్దూరు, న్యూస్‌టుడే: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఎం నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ తెరాస ప్రజాప్రతినిధులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు దాసరి కళావతి విమర్శించారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం గద్దల మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ధర్మారం శివారు పిట్టలగూడెంలో, వంగపల్లి గ్రామాల్లో నెల కొన్న సమస్యలపై మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి మండల సభలో ఉన్న వైస్ ఎంపీపీకి, ఎంపీడీవోలకు వినతి పత్రాలను అందజేసేందుకు వెళ్లిన గ్రామస్థులు, సీపీఎం కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. మహ్మద్ షఫీ, బోడపట్ల సావిత్రి, అనూక్, ఆలేటి రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం

కొమురవెల్లి(చేర్యాల), న్యూస్‌టుడే: శాశ్వత కరవు పీడిత ప్రాంతమైన చేర్యాల సబ్‌డివిజన్‌కు దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని విస్తరించిన ఘనత మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యదేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గురవయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా ఎత్తిపోతల పథకం కోసం ఎదురు చూసిన ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని తపాసుపల్లి వరకు విస్తరించారని, పనులను సైతం పూర్తి చేసి, ఏటూరునాగారం నుంచి గోదావరి నీటిని 1553 అడుగుల ఎత్తులోని తపాసుపల్లి రిజర్వాయర్‌లో ఎత్తిపోసిన ఘనత లక్ష్మయ్యదేనన్నారు. రవి, సత్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టారోచ్!

స్పందనకు వందనం

వడ్లకొండ (జనగామ రూరల్), న్యూస్‌టుడే: ఇటీవల కురుస్తున్న వర్షాలతో జనగామ మండలం వడ్లకొండ గ్రామం దుర్గామాత దేవాలయం వద్ద జనగామ-నర్మెట్ట రహదారిపై ఉన్న కల్వర్టు దెబ్బతిన్నది. దీంతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 13న 'ఈనాడు'లో 'పొంచి ఉన్న ప్రమాదాలు' అనే శీర్షికన ఫొటో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు కంకర మట్టితో గుంతకు మరమ్మతులు చేపట్టారు. 'ఈనాడు' కథనంతో సమస్య పరిష్కారం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





గ్యాస్ సరఫరా

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన భారత్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటల్లోగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. అలాగే అత్యవసరంగా గ్యాస్ కావాల్సిన వారికి బుక్ చేసుకున్న వెంటనే మూడు గంటల్లో కూడా గ్యాస్ సరఫరా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సరఫరా ఇతర సమస్యల సమాచారం కోసం 08716-221725, 08716-223999 నెంబర్లను సంప్రదించాలని కోరారు. అలాగే 94401 56789 ఆన్‌లైన్ నెంబర్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకోవాలని సూచించారు.

★ జనగామ పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటల లోపు సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సరఫరా ఇతర సమస్యలకు 98485 94391 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

'ఉద్యమాల్లో ముందున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం'

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ఉద్యమ నిర్మాణాల్లో ముందుండి పోరాడిన చరిత్ర రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ)కు ఉందని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎ.సదయ్య అన్నారు. ఎస్టీయూ ఆవిర్భవించి 70 వసంతాలు పూర్తయిన సందర్భంగా స్టేషన్ రోడ్డు ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తమ సంఘం పోరాడిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు అవలంభించే ఉత్తమ విధానాలను సమర్థిస్తూ, అసంబద్ధ విధానాలను వ్యతిరేకిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఎస్టీయూ జనగామ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.నరసింహారెడ్డి, నాయకులు కనకయ్య, భానుప్రకాశ్‌రావు, సిద్ధిరాములు, రమేశ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

చేర్యాల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయంటూ సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ నాయకులు కొంగరి వెంకట్‌మావో, ఒగ్గు రాజు, వి.కనకయ్య, ఎం.ఎల్లయ్య, కె.జయరాం, లింగం, దానయ్య పాల్గొన్నారు.

బస్ స్టేషన్ ఆధునికీకరణకు కృషి

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా కేంద్రంగా మారినందున ఇక్కడి నుంచి రవాణా పరంగా మరిన్ని బస్సు సర్వీసులు ప్రారంభించడంతో పాటు బస్టాండ్‌ను విస్తరించి మరిన్ని ఆధునికీకరణ పనులు చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. జనగామ డిపో నుంచి కొత్తగా వేములవాడకు ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్‌కు నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ బస్ స్టేషన్‌ను విస్తరించేందుకు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి ప్రతిపాదనలు అందజేస్తామన్నారు. ఇటీవల జనగామకు వచ్చిన మంత్రి మహేందర్‌రెడ్డికి చేసిన విజ్ఞప్తి మేరకే వేములవాడకు ఎక్స్‌ప్రెస్ బస్సు, సికింద్రాబాద్‌కు నాన్‌స్టాప్ బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో జనగామ నుంచి వజ్ర బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. జనగామ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ప్రభుత్వం సైతం ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. విద్యుత్తు పరంగా కొత్తగా నియోజకవర్గంలో 650 నియంత్రికలు ఏర్పాటు చేసినట్లు, మరో 12 ఉపకేంద్రాలు ప్రారంభ దశలో ఉన్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో సాగునీటి రిజర్వాయర్ల నుంచి నీటిని ఎత్తిపోయడానికి విద్యుత్తు విషయంలో కొంత ఇబ్బంది ఎదురవుతుందన్నారు. దీన్ని అధిగమించడానికి చంపక్ హిల్స్‌లో 400 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం మంజూరైనట్లు తెలిపారు. దీన్ని సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు వేగంగా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. డిపో మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి, పలు యూనియన్‌ల నాయకులు ఎల్.ఎల్.పతి, గిరిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్, న్యూస్‌టుడే: తెలంగాణ ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకు నాంది పలికిందని శాసనమండలిలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామ శివారు చంపక్‌హిల్స్‌లో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) నిధులు రూ.2 కోట్లతో జిల్లా పంచాయతీ రిసోర్సు సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ, జనగామలో పంచాయతీ రాజ్ శాఖ నిధులు, జిల్లా పరిషత్తు నిధులు రూ.1.10 కోట్లతో నిర్మించిన నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని వారు జడ్పీ ఛైర్ పర్సన్ గద్దల పద్మతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల వివక్ష కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందన్న కలలు నేడు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమయ్యే అన్ని రకాల వసతుల కల్పనకు ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపీపీ యాదగిరి, జడ్పీటీసీ సభ్యురాలు విజయ, జడ్పీ సీఈవో విజయగోపాల్, పీఆర్ ఈఈ శ్రీనివాస్, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రశేఖర్, సర్పంచిలు సిద్ధులు, వల్లాల మల్లేశం, ఎంపీటీసీ సభ్యుడు మహేందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

మద్దూరు, న్యూస్‌టుడే: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) మండల కమిటీని స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో మండల అధ్యక్షుడిగా నాళ్ల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కీర్తి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షుడిగా పోతుగంటి కరుణాకర్, ఉపాధ్యక్షులుగా ఎస్.నిర్మల, కార్యదర్శిగా ఎండీ షఫి, మహిళా కార్యదర్శిగా కే.రాజశ్వరి, రేబర్తి, దూల్మిట్ట, మద్దూరు కాంప్లెక్స్ కన్వీనర్లుగా శివప్రసాద్, చంద్రశేఖర్, కాటం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా నరేశ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నీలం కుమార్, నాగేశ్వర్, పోతిరెడ్డి సత్తయ్య, నరేందర్, జిల్లా మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమాదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శంకర్‌శర్మ వ్యవహరించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కళాశాలలపై చర్యలు తీసుకోవాలి'

చేర్యాల, న్యూస్‌టుడే: చేర్యాల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ సిద్దిపేట జిల్లా బాధ్యుడు అందె అశోక్ డిమాండు చేశారు. ఈ మేరకు జిల్లా ఇంటర్మీడియెట్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అనంతరం వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పోతుగంటి కిశోర్, పి.వెంకటేశ్, జనార్ధన్, రమేశ్ తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

సభను అడ్డుకున్న వారిపై కేసు నమోదు

మద్దూరు, న్యూస్‌టుడే: ఈనెల 18న మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్న పది మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వీరేందర్ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండల పరిషత్తు కార్యాలయంలో వైస్ ఎంపీపీ చల్ల లక్ష్మినరసింహారెడ్డి అధ్యక్షతన 18న మండల సర్వసభ్య సమావేశం కొనసాగుతుండగా సీపీఎం కార్యకర్తలతోపాటు వంగపల్లి, ధర్మారం శివారు పిట్టల గూడెంకు చెందిన పలువురు గ్రామస్థులు ఒక్కసారిగా సభలోకి దూసుకొచ్చి సభను అడ్డుకున్నారన్నారు. వైస్ ఎంపీపీ ఫిర్యాదు మేరకు అధికారుల విధులకు ఆటంకపరుస్తూ మండల సభ కొనసాగకుండా అడ్డుపడిన సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, సుంచు విజేందర్, దొంతి బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, గద్దల మహేందర్, బోయ రవి, సిద్దులు, బేజాడి మల్లారెడ్డి, సుంకోజు లక్ష్మణ్, పరిపూర్ణంలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

మద్దూరు, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధిని కులంపేరుతో దూషించిన ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరేందర్ శనివారం తెలిపారు. ఆయన కథనం... ఈనెల 18న స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం కొనసాగుతుంది. ఈ క్రమంలో ధర్మారం శివారు పిట్టల గూడెం, వంగపల్లి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసనగా వంగపల్లికి చెందిన దొంతి రాజిరెడ్డి, దొంతి బుచ్చిరెడ్డి, వల్లంపట్లకు చెందిన సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ఆయా గ్రామాల ప్రజలతో కలిసి సభలోకి దూసుకొచ్చి సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో మండల సభలోనే ఉన్న రేబర్తి సర్పంచి అందె భూపతి సభను అడ్డుకోవద్దంటూ వారిని వారించాడు. దీంతో కోపోద్రిక్తులైన ఈ ముగ్గురు వ్యక్తులు సర్పంచిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతడిని కులంపేరుతో దూషించారు. సర్పంచి ఫిర్యాదు మేరకు దొంతి రాజిరెడ్డి, దొంతి బుచ్చిరెడ్డి, ఆలేటి యాదగిరిలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రెడ్డి ఐక్య వేదిక మండల కమిటీ ఎన్నిక

మద్దూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో శనివారం రెడ్డి ఐక్య వేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కుర్మ రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో మండల ఐక్య వేదిక అధ్యక్షుడిగా ఊట్ల అనిల్‌రెడ్డి, కార్యదర్శిగా చిలుముల మహిపాల్‌రెడ్డి, సలహాదారుడిగా రాపాక బుచ్చిరెడ్డి, ఐక్యవేదిక యూత్ విభాగం మండల అధ్యక్షుడిగా ఇమ్మడి భాస్కర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఊట్ల నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, బాలనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని(సెప్టెంబరు 17) ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బేటీ బచావో-బేటీ పడావో రాష్ట్ర ఛైర్మన్ విజయలక్ష్మి, భాజపా జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భాజపా ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీదేవసేనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుంటే ఎంఐఎం పార్టీ చేతిలో కీలుబొమ్మగా మారిన తెరాస మాత్రం రాష్ట్రంలో అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. తెలంగాణ విమోచన కమిటీ జిల్లా ఛైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ దొంగరి మహేందర్, నాయకులు ఉడుగుల రమేశ్, ముత్యాలు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న భాజపా నాయకులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జనగామ డివిజన్, పట్టణ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ చౌరస్తాలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ పద్మనాభరెడ్డి కేక్ కోసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఫొటోగ్రఫీకి ఉన్న ప్రాధాన్యం గొప్పదన్నారు. ఎన్నో మాటలు, వ్యాఖ్యానాల్లో చెప్పలేని భావాలను ఒక్క ఛాయాచిత్రంలో చూపించే వీలుంటుందన్నారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దేవునూరి వెంకటేశ్వర్లు, ఉడుగుల కృష్ణ, రచ్చ మోహన్, ఉమేశ్, దిలీప్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో కేక్ కోస్తున్న ఏసీపీ పద్మనాభరెడ్డి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నర్మెట్ట, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సైలు సుధీర్, పవన్‌లు అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు శరత్, సదానందం, చైతన్య, ఎక్సైజ్ సిబ్బంది వెంకటయ్య, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజం కోసం తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జనగామ డిప్యూటీ డీఎంహెచ్‌వో అశోక్‌కుమార్ సూచించారు. బచ్చన్నపేట మండలం కొడవటూర్, కేసిరెడ్డిపల్లి, కట్కూర్, బండనాగారం, తమ్మడపల్లి, నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శనివారం మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచులు గంగం సతీశ్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, బాల్‌నర్సయ్య, శ్రీలత, బేజాడి సిద్దులు, హెచ్‌ఈవో అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం

చేర్యాల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చేర్యాల మండల, పట్టణ అధ్యక్షులను నియమిస్తూ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా చుంచనకోటకు చెందిన ఆది శ్రీనివాస్, చేర్యాల పట్టణ అధ్యక్షుడిగా కూరపాటి మధుసూదన్‌లను నియమిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

పోచన్నపేట (బచ్చన్నపేట), న్యూస్‌టుడే: మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలిన ఏపీఎం నరేందర్, పోచన్నపేట సర్పంచి కాంసాని మమత సూచించారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి కేంద్రాన్ని ప్రారంభించారు. సీసీ తిరుమల, యునిట్ అధ్యక్షురాలు సిద్ది లలిత, కార్యదర్శి మేకల రమాదేవి, సభ్యులు పాల్గొన్నారు.

తీజ్ వేడుకలు

నర్మెట్ట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో బంజారా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలకు ఐదో రోజు శనివారం ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొలకలతో నిండిన వెదురు బుట్టలతో గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజరా సంఘం మండల అధ్యక్షుడు దరావత్ కాశీరాం, నవీన్, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు

బచ్చన్నపేటలో వర్షం

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: బచ్చన్నపేటలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా ఎడతెరిపి లేకుండా మోస్తరు వర్షం కురిసింది. దీంతో జనం ఇంటి నుంచి బయటకు రాలేకపోయారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు మధ్యలోనే పనులు నిలిపేసి ఇంటి ముఖం పట్టారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ నమిలె ఎల్లయ్య మృతిచెందగా ఆయన కుటుంబాన్ని టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో పరామర్శించినట్లు పార్టీ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, అన్వర్, శ్రీనివాస్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Distributors: Less Investment 25% Profit. Training Free. FMCG Product 18 Yrs & Above Men/ Women Retd/ VRS/ Pvt. Emp. ✆ 9959244574

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

EDUCATION

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాండెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

REAL ESTATE

FLAT FOR SALE

వరంగల్ 'O' City లో సిద్ధి వినాయక టవర్స్ నందు 402, 502, 503, 3 BHK ప్లాట్లు అమ్మకానికి కలవు. 9848936383, 9440171483.

PLOT FOR SALE

వరంగల్, ఖమ్మం హైవేపై ASM కాలేజీ దగ్గర్లో 174 గజాల సౌత్ ఫేస్ ప్లాట్ సైజ్ 26/25 అమ్మకంనకు కలదు. గజానికి 16800/- లోను సౌకర్యం కలదు. Ph: 9866017144.

SHOP FOR SALE

రైల్వేస్టేషన్ నుండి 1 కిమీ కంకర్‌బోడ్ మెయిన్‌రోడ్ (100 Feet) మహబాద్ కమర్షియల్ Shops 2+ రెసిడెన్స్ అమ్మకమునకు కలదు. 100% వాస్తు (N/E Corner bit) రెండు సైడ్స్ రోడ్డుగల bit 252 గజాలు. 9397612181, 9963639027.

JOBS

వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/ Plastic covers మార్కెటింగ్ చేయటకు సేల్స్ ఎక్జిక్యూటివ్ కావలెను వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం Note: Nofees - Direct Job (only for Gents Q: 10th నుండి డిగ్రీ వయస్సు 25సం॥ నుండి 35సం॥ శ్రీ రాజాబ్యాగ్ డోన్ కర్నూలుజిల్లా ✆ 9440652285, 9963862168

Coaching Institute In Hanamkonda Looking For Office Staff & Office Boys. Pls Contact: 7093999925.

FACULTY / TEACHERS

Jyothi Technologies wanted Lecturer to Teach B.Tech Students ECE, CIVIL, MECH, EEE, CSE, all Subjects & Branches, Cont: 9885500368.

TOLET

COMMERCIAL

షట్టరు కిరాయికి ఇవ్వబడును

డాక్టర్లకు, మెడికల్ షాపులకు, ల్యాబ్‌లకు..

విజయ టాకీస్ రోడ్, జోయాలుక్కాస్ ప్రక్కన

కారు పార్కింగ్ సౌకర్యం కలదు.

Contact: 9849762965

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price Honda Mobilio- 2014, Tata Nano- 2009, Hyundai Verna 2007, Volkswagon Polo- 2011, And Honda Demo Cars also available for Sale ✆ 7799914027

VEHICLES WANTED

వరంగల్‌లోని యాదాద్రి ఇండస్ట్రీస్‌కు Maruti Omini Vans 100 Vehicles కొరకు 5 Yrs. Long Time Lease కు కావలెను. సం॥ 9133388891.

DRIVING SCHOOLS

RMR డ్రైవింగ్ స్కూల్ 4 వీలర్, 2 వీలర్ నేర్పించబడును. విత్ లైసెన్స్ కూడా ఇప్పించబడును. సంప్ర॥ 100 f రోడ్, శ్యామల గార్డెన్ ప్రక్కన, HNK @ 9642631451.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

సుప్రీం "ఇ" స్వచ్ఛమైన కోనసీమ కొబ్బరినూనె 30/100/200 ML బాటిల్స్‌కి ఏరియా వారీగా సబ్ డీలర్స్ కావలెను. Cell: 8466990883.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

FOR SALE

Commercial షట్టర్స్ బస్టాండ్ ఎదురుగా, హనుమాన్ టెంపుల్ రోడ్డులో గల Shutter అమ్మబడును. Cont: 9440785213, 9440872762.

వరంగల్‌లో బేకరి & ఫాస్ట్‌ఫుడ్ ఫర్నీచర్ అమ్మబడును. Cont: 7730092115, 9494843036.

HNK, బాలసముద్రం నందు సూపర్ మార్కెట్ సంబంధించిన షాపు ఫర్నీచర్‌తో అమ్మబడును. (or) లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 8712219640.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు Cont: 9849145043, 9866584455.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/ డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, P.hD పూర్తి. Eligible for Govt & Private Jobs. C/o. DSR కాలేజి. Hnk, Cell: 9346634381.

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైదరాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

HOME TUTIONS

VI- X (State/ CBSE), IIT Foundation, Inter, Degree Mathematics. Exp- 23 yrs. # 7981794139, 9573749560.

FINANCIAL SERVICES

SHARES

సిద్ధి వినాయక్ షేర్ ట్రేడింగ్. మార్కెట్ స్థితి ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెల 8% ఖచ్చితమైన రాబడితో రూ. 50000 నుండి పెట్టుబడి ప్రారంభం. అన్ని పెట్టుబడులకు లీగల్ అగ్రిమెంట్ కలదు. ఆఫీసు మాదాపూర్‌లో కలదు. 040-48517474/ 9176091791 కు కాల్ చేయండి. లేదా director@siddhivinayaktraders.in కు మెయిల్ చేయండి.

FOOD & RESTAURANTS

ఇగ్లు ఐస్‌క్రీమ్ వివాహ & శుభకార్యములకు ఐస్‌క్రీం హోల్‌సేల్ ధరలలో అమ్మబడును. సంప్ర॥ పోలం వేణుగోపాల్‌రెడ్డి 9849165892, 9849375236, అదాలత్.

CATERING SERVICES

బాల క్యాటరింగ్ సర్వీసెస్. అన్ని శుభకార్యములకు వంటలు & క్యాటరింగ్ చేయబడును. వెల్‌కమ్ ఫుడ్స్. మా ప్రత్యేకత హన్మకొండ వరంగల్. సెల్: 9395358002, 9346850482.

HEALTH CARE

మోకాళ్ళ నొప్పులతో బాధపడే వారికి శుభవార్త. ఇప్పుడు Alternative మెడిసిన్‌తో అన్నిరకాల కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, మెడ, వెన్ను నొప్పులు సులభంగా నయం కాగలవు. సంప్ర॥ 9440530045.

AYURVEDIC

Dr. A.సమ్మిరెడ్డి MD పంచకర్మ కేరళ ఆయుర్వేదిక్ సోరియాసిస్, కీళ్ళు, నడుమునొప్పులు, సైనసైటిస్, చర్మ, సెక్స్ మొ॥ దీర్ఘ వ్యాధుల చికిత్సలకు శ్రీ ధన్వంతరి హాస్పిటల్ పాతడిపోరోడ్, HNK. Cell: 9849343432.

YOGA & MEDITATION

మహర్షి ధ్యాన యోగ కేంద్రము-టైలర్ స్ట్రీట్ హన్మకొండ- ఆసనములు - ప్రాణాయమమ్ ధ్యాన శిక్షణకై సంప్రదించగలరు. Cont: 9391711160.

PILES

★ **పైల్స్** & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర॥ డా॥ జి.హేమలత, 9491819416, 9440428208.

HOME NEEDS

ఇంటిపై వాటర్ ట్యాంక్ నిండిపోయి నీరు వృధా పోకుండా ట్యాంక్ నిండగానే మోటర్ బంద్ అగు కంట్రోలర్స్ లభించును. ✆ 8464856262 HNK.

MOSQUITO SCREENS

దోమల నివారణకై అల్యూమినియం Mosquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును. & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing. ప్రొ॥ కిషన్, 9849467379.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

PROFESSIONAL SERVIES

ASTROLOGY

క్రొత్తఇంటి ప్లానులు + స్టీల్‌డిజైన్+ ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్-ప్రకాష్ గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు ✆ 7702013145

VAASTU

గౌరువాస్తు ఇంజనీర్‌గా గౌరు తిరుపతిరెడ్డి గారి వద్ద శిష్యరికము పొంది వాస్తులో 30 సం॥ల అనుభవము కల్గిన K. జయరాములు హన్మకొండ వాస్తు సవరణలు, ప్లాన్స్‌కు సం॥ప్ర॥ 9676982162.

PERSONAL INTEREST CATEGORY

MODELING & FASHION DESIGNING

హన్మకొండలోని లిడియా ఫ్యాషన్ బొటిక్ నందు మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాలకు సంప్ర॥ 9390112228.

PEOPLE CARE

BABY CARE CENTER

బేబికేర్ సెంటర్: మీ చిన్న పిల్లల సంరక్షణకై సంప్రదించండి. H.No: 4-3-130, కొత్తూరుజెండా, హన్మకొండ. సెల్: 9949193725, 9652276716.

REAL ESTATE

ఘట్‌కేసర్, ఉప్పల్, కీసర, రాంపల్లి, బీబీనగర్, హయత్‌నగర్, అవుషాపూర్, మేడిపల్లి, ఆదిబట్ల, కొంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతలలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 8019686878

400 & 419 Sq yds Building sale 10 Rooms All Facilities in Prime Location Kishanpura (Laskar Bazaar) Hanamkonda No Brokers. 7842263119.

ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్ష, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195

FLAT FOR SALE

3-BHK Delux Apt. in Premnagar Colony, Naimnagar, Opp: Lane, KU 1st Gate 1620 Sq.Ft. Ready for Occupancy. Vaastu Complient. 9866773400.

Hyd ఉప్పల్ మెట్రో దగ్గరలో HMDA హౌసింగ్ ప్రాజెక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో Indp. Villas & Duplex Houses అమ్మబడును. 80% బ్యాంక్ లోన్. Ph: 9505723911.

HOUSE FOR SALE

2BHK Independent Houses @ 22.54 Lakhs Shamirpet at Genome Shamirpet at Genome Valley Companies HMDA Approved Avail PMAY Benifits ✆ 9885169696

Uppal HMDA Housing Projects 20 Acres 230 Duplex & INDP Villas Near to Warangal Highway. 80% Bank Loan. ✆ 9700000171/8143697697.

2 Adjacent Independent RCC Old Houses 640 & 520 Sq.Yds H.No. 5-8-85 With All Amenities @ Lashkar Bazar Hanmakonda Warangal Opp: Gopi Krishna Residency Ph: 9121002691 For Sale

Duplex Villas HMDA Gated @ Uppal Parvathapur. 22 Acres, 240 Villas, 100' Road, Nr. Banks, Schools, Shoppings etc. ✆ 9347170900

Wgl, గిర్మాజిపేట్‌లో 186 చ॥గ॥ సెమి కమర్షియల్ G+2 ఫ్లోర్స్ 1000 S.Ft. Each (112 గ॥ కన్‌స్ట్రక్షన్ ఏరియా 76 గ॥ పార్కింగ్) in Prime లొకేషన్. 9866097209.

ఇండిపెండెంట్ నూతన గృహములు 100 చ.గ. నుండి 300 చ.గ. లలో నిర్మించినవి HNKలో అమ్మకమునకు కలవు. సంప్ర॥ కన్సల్టెన్సీ. 9533243989.

28 లక్షల 50 వేలకు B.B.నగర్ దగ్గరలో HMDA గే॥ కమ్యూనిటిలో Indp 2 BHK ఇంట్లో A/c, T.V, ఫుల్‌ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉప్పల్ బండ్లగుడ డిపో 200 Ft రోడ్‌లో విశాలవంతమైన వాతావరణంలో హౌజెస్, విల్లాస్ 80% బ్యాంక్ లోన్, 24L, 32L, 48L ✆ 7702192693.

ఘట్‌కేసర్, ఔషపూర్, వరంగల్‌హైవే ఫేసింగ్ HMDA అప్రూవుడ్ 29 లక్షలకే 150గ॥ ఇల్లు లక్ష రూ॥ బుకింగ్ 80% బ్యాంక్ లోన్ ఈ ఆఫర్ 10 మందికి మాత్రమే ✆ 9989943488

LAND FOR SALE

చేపల పెంపకంలో ఆసక్తి ఉందా? 3 ఎకరాలు 18 గుంటల నీటి కొలను చేపలు/ రొయ్యల పెంపకానికి అనుకూలమైనది. బ్రోకర్లు/ ఏజెంట్లకు అనుమతి లేదు. సంప్ర: 9110391997

PLOT FOR SALE

Nature Hills: 100Ac HMDA Layout with L.P.No: @ Ghatkesar & 19km from Uppal, Near I.T.Hub, Loans, Spot Reg. ✆ 9346204344

For Sale 335 Sq.Yards Residential Plot East Facing Back Side of Kakatiya University Campus Hanmakonda. Ph: 9640245501/ 9160250838

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Just Pay 2 Lakhs Only HMDA Approved Layout Open Plots & 21 Lakhs Houses @ Aushapura, Ghatkesar Highway Facing, Bank Loans 85% ✆ 9949444848/ 9573743652

హంటర్ రోడ్, బ్లూడైమండ్ బార్‌ను అనుకొని వెనుక, రీజినల్ సైన్స్ సెంటర్ ప్రక్కన 843 చ॥గ తూర్పు రోడ్, ఈశాన్యం పెరుగుదల, LRS కు రూ. 10000/ కట్టబడింది. మొత్తం లేదా, 100/150 చ॥గ అమ్మబడును. 9440580150.

Hyd- యాదగిరిగుట్ట దగ్గర్లో వంగపల్లి నుండి మోటకొండూర్ మండల హెడ్ క్వార్టర్స్ ఆనుకొని DTCP అప్రూవ్డ్ Plots చ॥గ॥ 1899/- స్పాట్ రి॥ వాయిదాల పద్ధతి కలదు. శ్రీనివాస్: 9348012357

జులైవాడ, ప్రకాష్‌రెడ్డిపేట, లోటస్‌కాలని/I 250 చదరపు గజాలు గల 4 ప్లాట్లు F/F కొలతలకు 29.6x76 గల ప్లాటు అమ్మబడును. cell 8919104110, 9849630690

హైదరాబాద్‌లో హయత్‌నగర్, బాటసింగారం, మౌంట్‌ఓపెర, తొర్రూర్, కోహెడ మజీద్‌పూర్, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945 / 9393523941

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

వరంగల్ హైవే ఘట్‌కేసర్ NFC నగర్ దగ్గరలో & భువనగిరి న్యూ కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో తక్కువ బడ్జెట్‌లో HMDA రెసి॥ ప్లాట్స్, విత్ బ్యాంక్ లోన్‌తో. Ph: 9618681226/ 9391931199

HNK రెడ్డిపురం Canal క్రింద 127 గ॥ South ఫేస్ గల ప్లాట్ అమ్మబడును. (No Brokers) Clear Title. 8008709880, 9963360438.

HNK NGO'S కాలని రోడ్, రాఘవేంద్రనగర్ Ph-II రోడ్ నెం: 15 లో (43 1/2X 51.3) 248 గ॥ వెస్ట్ ఫేస్ KUDA LRS గల ప్లాట్ అమ్మబడును. 9949023355, 9395511112.

Aushapur(Ghatkesar) Vill, 0.3 K.m From Wgl - Hyd main Rd manorupa medows Pl No 150, 267 W/F ✆ 9502028978, 9849050413.

బోనగిరి & యాదగిరిగుట్ట ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఎర్రచందనం మొక్కలతో, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టండి. అధిక లాభాలు పొందండి. తక్కువ సమయంలో కేవలం 1656/- చ॥గ॥ 24 గం॥ సెక్యూరిటీ, లైఫ్‌టైం ఫ్రీ. మెయింటనెన్స్ ✆ 9396677876

ఉర్సుగుట్ట వెనుక, ఆదిత్యా ఎన్‌క్లేవ్ నందు 40' రోడ్లతో KUDA లేఅవుట్ DP నెం. ప్లాట్ సౌత్ ఈస్ట్ బిట్ ప్లాట్ నెం. 10 అమ్మకానికి కలదు. మొ: 9666121333

యాదగిరిగుట్ట నుండి 3Km దూరంలో పెద్ద కందుకూరులో తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. మంచి వాస్తు & ప్లాట్లు సైజులు కలవు. అన్ని సౌకర్యాలు కలవు. బ్యాంకులోను కలదు. 040-24126888.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049.

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

In Nakkalagutta, Beside More Super Market, Opp: Church, 540 Sq. Yards, Open Plot is for Sale. Cell: 9985002241, 9490685482.

హైదరాబాద్, బోడుప్పల్, మేడిపల్లి సాయిప్రియ, చెంగిచెర్ల, నారపల్లి, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్, బీబీనగర్ ఇండ్లు, ప్లాట్లు అమ్మబడును, కొనబడును. ✆ 9391122509.

హన్మకొండ పోలీస్ కాలనీలోని 200 చ॥గ॥లు & 260 చ॥గ॥జాల E/F గల Plot లు అమ్మబడును. Cnt: 9392353243.

HNK, 100 Ft Road (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, క్లియర్ టైటిల్ 50x45, 245 గ॥లు Square Corner ప్లాట్ అమ్మబడును. # 9700459171.

ఏనుమాముల మార్కెట్ మేన్ రోడ్‌కు గల open plot 125 Yards south face గల ప్లాట్ అమ్మబడును. Cnt: 9908937491.

ఎర్రగట్టుగుట్ట Kits College ఎదురుగా అంబాల రోడ్, 450 గజముల ఈస్ట్ ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. Cnt: 9908208676.



SHOP FOR SALE

HNK చౌరస్తా C.P రెడ్డి కాంప్లెక్స్‌లో 1st Floor కాంప్లెక్స్ మధ్యలో ఉన్న Commercial షట్టర్ అమ్మబడును. Cont: 9849429277.

HNK Prime locationలో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మబడును. ఆసక్తి గలవారు 8978909631.

LEASE / RENT

HNK కొత్తూరు జెండా - కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్తుల New బిల్డింగ్ (ప్రతి ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/ అద్దె ప్రాతిపదికన నర్సింగ్ హోమ్‌లు/ బ్యాంకులు/ మెడికల్ షాపులకు/ స్కూల్స్/ ట్యుటోరియల్స్‌కు/ ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజు/ అద్దెకివ్వబడును. సం॥ 9032473508. Email: renthnk@gmail.com

బొల్లికుంట వాగ్దేవి కాలేజీకి 1 K.M దూరంలో గల Godawn 11000 Sft గల Godawn Lease కి గాని, Rentకి ఇవ్వబడును. Cont: 8978635553.

WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలో 50 నుండి 60 ఎకరముల రిజర్వ్ ఫారెస్టుకు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర: 9390801237/ 9133897766

LEASE / SALE

సూపర్ మార్కెట్ & బిల్డింగ్ లీజు/ అమ్మకం

హన్మకొండలోని గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లోని 270 ఫ్లాట్లవారికి ఇతరులకు సప్లయ్ చేస్తూ మంచి రన్నింగ్‌లో ఉన్న ఎయిర్ కండిషన్ గల సూపర్ మార్కెట్ మరియు బిల్డింగ్ వేరు వేరుగా గాని మొత్తం గాని లీజు లేదా అమ్మబడును.

వివరాలకు: **9912151553** **9849161881**

TOLET

NGO's Colony, Raghavendra Nagar, # 2-8-357, 3 B/R, H, K, 24 Hrs Water with all Facilities E/F, is for rent. Cell: 9885548370.

కాజీపేట మెయిన్‌రోడ్‌లో 1st Floor (Opp డిస్ట్రిక్ట్ బస్‌స్టాప్) Shutter కిరాయికి ఇవ్వబడును. Well Furnished. Cnt: 9866963748.

2 Bed Room Flats for rent with Car Parking in Omkara Nilayam at Kakatiya Colony, Opp: Alankar Junction (Reliance Super), Hnk. Cont: 9849352593, 9490852801.

Fully Furnished House at Ramky Enclave for Rent to Office Only, Cont: 9347736482.

HNK, శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK 3rd ఫ్లోర్ Rs. 5500. 24Hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175.

COMMERCIAL

At Adalath beside D-Mart 2nd plot to main Rd, 3 Floor building with 1200 sft each floor Cellar Parking for 2 Wheelers, with lift Provision, suitable for Pvt Offices, Showrooms, Institutes etc. ✆ 98486- 22160.

దేశాయిపేటలో మంచి రన్నింగ్‌లో ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ 1700 S.Ft. మొత్తం లేదా 1000 S.Ft., 700 S.Ft. విడివిడిగా ఇవ్వబడును. Offices, Banks, Colleges, Chitfunds కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. 9849434253.

NGO'S Colony రోడ్, భవానీనగర్ చౌరస్తాలో ఒక Shop & I Floor లో 1300 S.Ft. గలది Tuition, Chitfund, Office లకు కిరాయికి గలదు. 9849501498, 9849833162.

7500 S.Ft. గల గోదాం కిరాయికి ఇవ్వబడును. సుభాష్ రోడ్, కరీమాబాద్, వరంగల్. రామ్-లక్ష్మణ్ గార్డెన్ పక్కన, Cont: No. 9849411122, 9866728280.

HNK దర్గా 100 Ft రోడ్ PF ఆఫీస్, రైల్వే ట్రాక్ దగ్గర 10,000 Sqft గల Open Plot గోదాం కోసం షెడ్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. 9490119248.

JOBS

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు ఏరియాల వారిగా Agents కావలెను. (Salary 10,000 to 25,000) Cell: 8317680173.

ఆయా కావలెను. హన్మకొండ ఇంట్లో 1 సం॥, 4 సం॥ పిల్లలను చూసుకుంటు ఇంట్లో పనిచేయడానికి Cnt: 9052526111, 9052526222.

State Lavel Talent Test మరియు School Books Promote చేయుటకు Marketing సిబ్బంది కావలెను. Sal: 8K + Ince, Q: Degree. Ph: 7893172614/ 7287897864. Hyderabad.

అనుభవం కల్గిన సేల్స్‌మేన్స్ 3గురు కావలెను. జీ: 8100/- వరంగల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: పద్మావతి పర్నిచర్స్, శివనగర్, అండర్‌బ్రిడ్జ్, వరంగల్.

HNK, Kishanpura లోని శ్రీ లక్ష్మి నర్సింగ్ హోమ్ నందు పని చేయుటకు BSc/GNM నర్సులు కావలెను. సం॥ 9848039034, 9182634040.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు ఫ్రీ+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

వరంగల్ గొర్రెకుంటలో కృపా బేకరీ (ప్రొడక్ట్స్) ఫ్యాక్టరీలో పనిచేయుటకు లేబర్స్ స్త్రీలు మాత్రమే. 30 సం॥ లోపు కావలెను. Ph: 9866582020.

పరకాలలోని ఆసుపత్రిలో పనికి వంటకు ఏ బాదరబందీ లేని ఆడమనిషి లేదా భార్యభర్తలు కావలెను. వసతి కల్పించబడును. సంప్ర: 9866974345, 9703434345.

మా ఆఫీస్ నందు ఇంటర్‌నేషనల్ (ప్రొడక్ట్స్) డెమో చేయుటకు ఉత్సాహవంతమైన మహిళలు కావలెను. వ॥ 22 పైన, అర్హత ఇంటర్, WGL, HNK వారికి ప్రాధాన్యత జీతం: 7 వేలు- 20 వేలు ఇంటర్వ్యూ: 20-8-17 11 AM, సం॥ 9347901233.

శ్రీ కన్సల్టెంట్ సంస్థలో పని చేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ (F) & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అర్హత: Any Degree. Contact No. 8686968888, 9985751410.

ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు (F) Age 35 సం॥ లోపు ఆసక్తిగల అభ్యర్థులు & ఏజెన్సీ (M (or) F) కావలెను. Contact No. 9390178793.

క్యూర్‌వెల్ హాస్పిటల్, వరంగల్ వద్ద పనిచేయుటకు ఫుల్ టైమ్ డాక్టరు, ఆబ్‌స్టెట్రీషియన్ MS లేదా DGO కావలెను. సంప్ర: 9440171175 లేదా 9866565035

ఉద్యోగం చేస్తే మీ జీవితం మారుతుందా? మీ జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి గొప్ప అద్భుత అవకాశం. అందరికి అవకాశం కలదు. Q: Any Degree, Age: 24+, ✆ 98491 70937.

వరంగల్‌లోని ప్రముఖ మార్కెటింగ్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary 25,000/-. Pls. Call: 10 AM - 5 PM. సం॥ 8328083336.

Kubota ట్రాక్టర్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (3 to 4 Y. Exp. in ట్రాక్టర్ సేల్స్) సేల్స్ మేనేజర్ (7 to 8 Y. Exp.) సాయి ఆగ్రో షాప్ మెషినరీ డో No. 23-6-73/4, హంటర్ రోడ్, హన్మకొండ. 7997991536, 7550223440.

Trims Mens Parlour లో పనిచేయుటకు Workers కావలెను. కొత్తూరు మార్కెట్, HNK. Cont: 9989417883.

మా సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ టెక్నీషియన్ 6500+ T.A., టెలికాలర్స్ 4500 కావలెను. అర్హత: ఇంటర్, ITI. P/F 2 వీలర్స్ ఉండవలెను. 9949691670.

ప్రముఖ US based కంపెనీనందు P/F చేస్తూ మంచి ఆదాయం సంపాదించే అవకాశం. (ఫ్రెషర్స్, ఎంప్లాయ్, రిటైర్డ్ ఎంప్లాయ్, హౌస్ వైఫ్, వ: 18+ Q: ఇంటర్+ ✆ 79896 50340, 96762 82550.

రక్షిత హోంకేర్ (హైదరాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్లు నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజ్/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజ్ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

హన్మకొండ రెస్టారెంట్‌లో పని చేయుటకు వెయిటర్స్, తందూరీ మాస్టర్స్ కావలెను. భోజన వసతి కల్పించబడును. సెల్: 90634 44446.

వరంగల్ విజయలక్ష్మి హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM, GNM (F) సిస్టర్స్ కావలెను. 9396213918, 0870-2500458.

భారత్ పెట్రోల్ బంక్ (కింగ్స్‌వే హోటల్ ప్రక్కన, హంటర్ రోడ్, వరంగల్)లో పనిచేయుటకు 18 సంవత్సరాలు పైబడిన స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. సంప్ర: సెల్: 9848069232.

హాస్పిటల్‌లో పనిచేయుటకు ANM/ GNM, వార్డ్ బాయ్స్ ఆయాలు కావలెను. బేబీస్ లైఫ్ హాస్పిటల్, సుబేదారి, హన్మకొండ. Cont: 9989510003.

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆన్‌లైన్ సర్వీసెస్ & DTP. Age: 24, Exp-1 Yr. మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్, రత్న హోటల్ ప్రక్కన, Opp: ఓల్డ్ జుబిలీ హాస్పిటల్, పోచమ్మ మైదాన్, Wgl, 9912214316.

ఆఫీస్‌బాయ్ కావలెను & మార్కెటింగ్ సిబ్బంది Rtd/ గృహిణిలు/ LIC ఏజెంట్‌కి అవకాశం. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ హన్మకొండ బ్రాంచ్ కొరకు. మంచి జీతం ✆ 9000176268

టిప్పర్ లారీ నడుపుటకు డ్రైవర్స్ కావలెను. జీతం: రోజు 1000, Cnt: 9666678592, 9666681790.

I Wanted to Work as Part time Maths Techer (6 to 10th) Higher Classes, 10 yrs Exp, M.Sc., B.Ed., Cont: 9490333100.

Wanted Lab Technician & Staff nurses Sri Sri Neuro Center. HNK, Warangal. Cont: 9951682423, 9849942797.

Wanted Male & Female Telecallers, Receptionist & Marketing Executives. Contact: 9603449713.

Wanted Auto Drivers from Hanamkonda for ICL Courier Beside D-Mart, Subedari, Hnk, 9491660721, 8466013696.

ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు Sales Girls కావలెను. Only Ladies. Ex: 2 Year's. Cont: 9701572572, 9940444004.

హన్మకొండ చౌరస్తా దగ్గరలో గల లేడీస్ ఎంపోరియంలో (కంగన్ హాల్) సేల్స్ చేయుటకు boys & Girls. కావలెను. 8978052121.

HNK, బొటిక్ నందు పనిచేయుటకు లేడీస్ టైలర్ & కటింగ్ మాస్టర్ కావలెను. జీతం: 8 వేల నుండి 12 వేల వరకు, అనుభవం గల వారు సంప్రదించండి. 9390112228.

GNM, B.Sc Nursing సిస్టర్స్ కావలెను. 6 గంటలు డ్యూటీ, జీతం 7 నుండి 12 వేలు. శ్రీదేవి హాస్పిటల్, విజయటాకీస్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. Cell: 9550155888.

FACULTY / TEACHERS

Young Females To Teach Science, Maths, Comp for Classes 1 to 5th & Clerk cum Accountant E/M, Charbouli, Wgl 9393365733.

Wanted Trained & Experienced Teachers to Teach all Subjects from 1st - 10th (EM). Cont: Imm, Warangal Central Public School, Fort Road, Wgl. # 6451983.

Wanted English Teacher to Teach up to X class salary 16000, Liberty High School Jakaram, Mulugu, 9603009916, 9912837515.

Wanted Teachers to Teach Maths & Biological Science for Higher Classes. English Fluency Must in Vani School, Regonda. Cont: 9949743619, 9063795863.

Wanted Qualified & Experienced Teachers from E/M Background to Teach G.Science & Kindergarten Rosy High School, Hnk. 9849236024, 9502270520.

Wanted Teachers to Teach all Subjects... Veda Vyasa Vidyalayam, 7396620555, 9441001756.

Wanted 8th to 10th Phy. Sci. Tr. Male/ Female, 6 Periods Salary Rs. 18000. School Timings 8-45 am to 5-15 PM. Walk in Interview. Rising Sun School, Kothawada, Wgl. Cell: 8333996260.

To Teach IIT Physics, IIT Maths and Navodaya Trained Teachers. English Fluency. Exp. is must. 9949672588, 9849538892.

To Teach VII to X Class Maths, Physical Science Vandana High School, E/M. Shivanagar, Wgl. Cell: 9849943040.

To Teach VII to X Class English and X Class Incharge. Sri Saraswathi, Vidhyaniketan, H.School, E/M. Girmajipet, Wgl, # 9866045089.

మామునూరు శివారు నందుగల నవోదయ కోచింగ్ సెంటర్ నందు ఇంగ్లీషు బోధించుటకు పార్ట్‌టైం ఇంగ్లీషు టీచరు కావలెను. 9676145612, 8978567783.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

TOURS & TRAVELS



కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్ 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పండరీపూర్, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశీలో 9 ని॥ అలహాబాద్ సీతామఢి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశారణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకలు మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాథ్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శంకరీదేవితో @ 33,999/- కోణార్క, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వర్‌లతో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై లిమిటెడ్. ✆ 91779 42424.

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. **250/-**
Colour Rs. **290/-** only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
76748 14477
80086 95558

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉన్నత విద్యా ప్రమాణాల పెంపులో అధ్యాపకులే కీలకం

కేయూ ఉపకులపతి ఆచార్య సాయన్న



ప్రసంగిస్తున్న ఆచార్య సాయన్న

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: మారుతున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచడంలో అధ్యాపకుల పాత్ర కీలకమైందని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న అన్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన, అధ్యాపకుల భర్తీతో గణనీయమైన ఫలితాలను రాబట్టవచ్చునని చెప్పారు. కేయూ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేయూ విశ్రాంత అధ్యాపకుల సంఘం వారు నిర్వహించిన ఒక రోజు సదస్సులో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేయూ వాణిజ్యశాస్త్రం కళాశాల సెమినార్ హాల్లో జరిగిన సమావేశానికి కేయూ విశ్రాంత అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు ఆచార్య టి.భాస్కర్‌రావు అధ్యక్షత వహించారు. "తెలంగాణలో ఉన్నత విద్య" అనే అంశంపైన సాయన్న ప్రసంగిస్తూ.. తెలంగాణలో ఉన్నత విద్యారంగం పలు సంస్కరణలతో ముందుకు సాగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడితే ఉన్నత విద్యారంగం మరింత బలోపేతమవుతుందని తెలిపారు. కేయూలో 136 అధ్యాపకుల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని చెప్పారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం ప్రసంగిస్తూ.. కేయూ విద్యార్థులు అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలు పొందారని అన్నారు. విదేశాల్లో పరిశోధనలు కొనసాగిస్తున్నారని చెప్పారు. తరగతుల బోధన, పరిశోధనలపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి విశ్రాంత అధ్యాపకులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎండీ.ఇక్బాల్‌అలీ, కేయూ మాజీ ఉపకులపతి ఆచార్య ఎన్.లింగమూర్తి, కేయూ విశ్రాంత ఆచార్యులు కె.వెంకట నారాయణ, ఏ.శంకరయ్య, ఏ.పురుషోత్తంరావు, ఎస్ఎం.రెడ్డిలు ప్రసంగిస్తూ.. ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలను పట్టించుకోవడంలేదన్నారు. ఫలితంగా ఉన్నతవిద్య సంక్షోభంలో పడిందన్నారు. ఉన్నత విద్యలో నాణ్యతను పెంచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కేయూ విశ్రాంత అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య పి.ఇంద్రసేనారెడ్డి, విశ్రాంత ఆచార్యులు కె.రమణయ్య, ఎం.కిష్టయ్య, కె.సుధాకర్, మాణిక్యాంబ, జి.బాలస్వామి, పి.రఘునాథరావు, వాణిజ్యశాస్త్రం సీనియర్ ఆచార్యులు ఎస్.కమలేశ్వర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల్లో స్పాన్సర్డ్ విభాగంలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు 27

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం వారు అందిస్తున్న పీజీ కోర్సుల్లో స్పాన్సర్డ్ విభాగంలో ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థులు తమ దరఖాస్తులను ఈనెల 27వ తేదీలోగా అందజేయాలని కేయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య వడ్డె రవీందర్, సంయుక్త సంచాలకులు డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ టి.రాజకొమురయ్యలు శనివారం ప్రకటనలో తెలిపారు. కేయూ పీజీసెట్-2017లో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. ఏదైన సంస్థ, పరిశ్రమల నుంచి ఆమోదపత్రాన్ని తీసుకొని దరఖాస్తు ఫారానికి జత చేయాలని వివరించారు. క్యాంపస్‌లోని ప్రవేశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. కోర్సులు, ఫీజుల వివరాలను కార్యాలయంలో సంప్రదించవచ్చునని అధికారులు పేర్కొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



స్టాండింగ్ కమిటీ సభ్యులను అభినందిస్తున్న మేయర్, ఉపమేయర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఊహించినట్లే అంతా అయింది.. మహా నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ పదవులను అధికార పక్షం తెరాస సభ్యులే దక్కించుకున్నారు. స్థాయీ సంఘంలోని ఆరు పదవులకు ఆరుగురు కార్పొరేటర్లు నామినేషన్లు వేశారు. పోటీలేకపోవడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం ప్రకటించారు. బయ్యస్వామి, వీరగంటి రవీందర్, రాజునాయక్, జక్కుల వెంకటేశ్వర్లు, నల్ల స్వరూపరాణి, యేలుగం లీలావతి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలను అదే అందించారు. అనంతరం మేయర్ నరేందర్, ఉప మేయర్ సిరాజుద్దీన్‌లను కొత్త సభ్యులు కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచనలు, సలహాల మేరకు మహా నగరాభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేస్తామని మేయర్ నరేందర్ చెప్పారు. ఓరుగల్లు మహా నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామన్నారు.

నేటి చికెన్ ధరలు



కిలో వెల రూపాయలలో

	వెన్‌కాబ్	సుగుణ
ఫారం	86	86
హోల్‌సేల్	..	..
లైవ్ రిటైల్	101	101
డ్రెస్డ్ స్కిన్‌తో	141	146
స్కిన్‌లెస్	167	175

సుగుణ : 93479 48884, 93464 02116
వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట

మాదే తుది నిర్ణయం..!

■ విద్యాపరంగా మిగతా వారి సలహాలు స్వీకరిస్తాం
■ సోషల్ మీడియాతో సమయం వృథా
■ 'న్యూస్‌టుడే' సర్వేలో విద్యార్థుల మనోగతం

విద్యానగర్, న్యూస్‌టుడే : ఉరకలెత్తే ఉత్సాహం... అంబరాన్ని తాకేందుకు సైతం వెరవని ఉక్కు సంకల్పం వారిది.. దేశ భవిష్యత్తుకు ప్రతిరూపాలు.. నేటితరం విద్యార్థులు చదువుల ప్రస్థానంలో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ.. కొత్త కోర్సుల ఎంపిక లోనూ వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ.. ముందుకు సాగుతున్నారు వారు.. తమ భవితను బంగారు మయం చేసుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తామని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం మొదలైన సందర్భంగా వరంగల్ నగరంలో బీటెక్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ కోర్సులు చదువుతున్న 100 మంది విద్యార్థులతో 'న్యూస్‌టుడే' ఓ సర్వే నిర్వహించింది. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇచ్చారు. సర్వేలో పలు అంశాలపై వారు వెలుబుచ్చిన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

మా కోర్సు మా ఇష్ట ప్రకారమే..

ప్రస్తుతం ఎన్నో రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇష్టమున్న కోర్సును ఎంపిక చేసుకుంటే ఆసక్తితో, మరింత పట్టుదలతో చదువుతామని మంచి ఫలితాలు వస్తాయని ఫార్మసీ విద్యార్థులు దిత్య, వైష్ణవి, వినయ్‌చంద్, అసీమ్, ప్రియాంక తదితరులు వివరించారు. కొంతమంది విద్యార్థులు మాత్రం తల్లిదండ్రుల సూచన మేరకు కోర్సును ఎంపిక చేసుకున్నామన్నారు. మరి కొద్ది మంది విద్యార్థులు మాత్రమే తమ స్నేహితుల సలహా మేరకు కోర్సును ఎంపిక చేసుకున్నామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగమే కావాలి

ప్రైవేట్ ఉద్యోగాలకు సరైన భద్రత లేదని అవి ఎప్పుడు పోతాయో, ఎప్పుడు ఉంటాయో తెలియని పరిస్థితి ఉందని, అందుకే తమకు ప్రభుత్వ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నామని సర్వేలో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు సాయి కిరణ్, అపర్ణ, మౌనిక, అర్పిత, దీపిక తదితరులన్నారు. తీవ్ర పోటీ ఉన్నా ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. కొంతమంది విద్యార్థులు మాత్రం ప్రైవేట్ ఉద్యోగానికే జై కొట్టారు. అక్కడ కష్టపడి పని చేస్తే హోదా, జీతభత్యాలు త్వరగా పెరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. మరి కొంతమంది మాత్రం స్వయం ఉపాధిని ఎంచుకొని పది మందికి ఉపాధిని ఇవ్వడమే తమ ఆశయమని చెప్పారు.

విద్యా విధానంలో మార్పు అవసరం

ప్రస్తుతం దేశంలో అమలులో ఉన్న విద్యా విధానంలో నాణ్యత ప్రమాణాలు సరిగా లేవు.. ఫీజుల నియంత్రణ జరగడంలేదు. కోర్సు పూర్తయ్యాక తమకు ఉద్యోగం వస్తుందనే నమ్మకం లేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందేలా చేయాలని బీటెక్ విద్యార్థులు అవినాష్, కీర్తన, సౌజన్య, చైతన్య, విష్ణుప్రియ కోరారు. కొంతమంది విద్యార్థులు మాత్రం విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ చదువులతో మంచి ఉద్యోగాలు సాధించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అతి కొద్దిమంది మాత్రమే ఈ విద్యా విధానం బాగుందన్నారు.

తల్లిదండ్రులు నిఘా పెట్టడం లేదు..

తమలో క్రమశిక్షణ లోపించడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు, అధ్యాపకులు సరిగా నిఘా పెట్టకపోవడమేనని, మితిమీరిన స్వేచ్ఛను, అవసరానికి మించి డబ్బును ఇవ్వడంతోనే దారి తప్పుతున్నారని ఇంజినీరింగ్ విద్యార్థులు సాయి, రోహిత్, సురేష్, ప్రశాంత్ పేర్కొన్నారు. మరి కొంతమంది విద్యార్థులు మాత్రం నేటి సినిమాలు, ఎంచుకున్న స్నేహితులతో కూడా క్రమశిక్షణ లోపిస్తుందన్నారు. మరి కొంతమంది విద్యార్థులైతే నైతిక విలువల గురించి చెప్పకపోవడంతోనే క్రమశిక్షణ రాహిత్యానికి కారణమని పేర్కొన్నారు.



సర్వే ఫారాలు నింపుతున్న కేయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు



సర్వేలో పాల్గొన్న విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ విద్యార్థులు

సోషల్ మీడియాతో సమయం వృథా..


ప్రస్తుతం ప్రపంచాన్ని శాసిస్తున్న సోషల్ మీడియాతో రోజూ గంటల కొద్ది సమయం కాలక్షేపం చేస్తున్నామని, తద్వారా పుస్తకాలను చదవలేకపోతున్నామని ఫార్మసీ విద్యార్థులు ఇందు, సాహితి, రంజిత్, కార్తీక్, విష్ణు చెప్పారు. సోషల్ మీడియాతో కొంత జ్ఞానం పెరుగుతుందని సర్వేలో పాల్గొన్న కొంతమంది విద్యార్థులు వివరించారు. మరి కొంతమంది విద్యార్థులు మాత్రం సోషల్ మీడియా తమ కెరీర్‌ను తీవ్రంగా నష్టపరుస్తుందని చెప్పారు.

తీవ్ర పోటీతో ఒత్తిడి...

ఆడుతూ పాడుతూ చదవాల్సిన చదువును తీవ్ర పోటీ వాతావరణంతోపాటు తమ తల్లిదండ్రులు, అధ్యాపకులు కొంతమంది విద్యార్థులతో పోల్చి ఒత్తిడికి గురయ్యేలా చేస్తున్నారని సర్వేలో పాల్గొన్న బీటెక్ విద్యార్థులు ప్రవీణ్, శ్రీకాంత్, అనిల్, రాజేష్ అన్నారు. ఒత్తిడితో చదువులపై ఏకాగ్రత పెట్టలేకపోతున్నామన్నారు. మరి కొంతమంది విద్యార్థులు మాత్రం తమ స్థాయికి మించి లక్ష్యాలు నిర్దేశించడంతోనే ఒత్తిడికి గురవుతున్నామని వివరించారు. కొద్ది మంది విద్యార్థులు మాత్రం ప్రస్తుత విద్యా విధానంతోనే ఒత్తిడికి గురై తీవ్రంగా నష్టపోతున్నామన్నారు.


ఈ సర్వేలో మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొనగా తుది ఫలితాలు ఇలా ..

కోర్సు ఎంపికలో ప్రాధాన్యం ఎవరిది?




మా ఇష్టప్రకారమే	63
తల్లిదండ్రుల సూచన మేరకు	27
స్నేహితుల సలహాతో	10

ఎలాంటి ఉద్యోగాన్ని కోరుకుంటున్నారు?




ప్రభుత్వ ఉద్యోగం	68
ప్రైవేట్ ఉద్యోగం	18
స్వయం ఉపాధి	14

ప్రస్తుత విద్యా విధానం




బాగాలేదు	39
మారాలి	43
బాగుంది	18

విద్యార్థులపై ఒత్తిడికి కారణం




శక్తికి మించి లక్ష్యాలను నిర్దేశించడం	28
ప్రస్తుత విద్యావిధానం	21
తీవ్ర పోటీ వాతావరణం	51

నేటి విద్యార్థుల్లో క్రమశిక్షణ రాహిత్యానికి ప్రధాన కారణం



సినిమాలు, స్నేహితులు	23
తల్లిదండ్రులు, అధ్యాపకులు నిఘా పెట్టకపోవడం	58
నైతిక విలువల గురించి చెప్పకపోవడం	19

సోషల్ మీడియా వినియోగం



జ్ఞానాన్ని పెంచుకుంటున్నాం	27
సమయాన్ని వృథా చేసుకుంటున్నాం	54
కెరీర్‌ను నష్టపర్చుకుంటున్నాం	19



కాకతీయుల కళా వైభవం.. ద్విగుణీకృతం



కాకతీయుల కళా వైభవాన్ని చాటి చెప్పే ఖిలా వరంగల్ కోటలోని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కొత్తందాలను సంతరించుకుంటోంది. శిల్పకళా సంపద తడిసి ముద్దయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కళా తోరణాలతో పాటు ప్రదర్శనగా నిలిపిన రాతి కళా ఖండాలు, శిల్పాలు కడిగిన ముత్యంలా మెరుస్తున్నాయి. ఆకాశంలో కారుమబ్బులు.. నేలపై పచ్చని తివాచీ పరిచినట్లుగా పరిసరాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి ప్రసాదించిన వరంలా మారిన కోట పర్యటకుల్లో ఆహ్లాదాన్ని నింపుతోంది.

– న్యూస్‌టుడే, ఖిలావరంగల్

సందేహమేదైనా సమాధానం లభ్యం..!



ఒక్క క్లిక్‌తో పోటీ పరీక్షల సమాచారం

అందుబాటులో మ్యాడ్‌గై లాబ్స్ యాప్

– న్యూస్‌టుడే, ఎన్జీవోస్‌కాలనీ

ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలేవి? అవి ఎప్పుడుంటాయి.. ఏయే నోటిఫికేషన్లు ఎప్పుడు వెలువడుతున్నాయి.. వాటికి ఎలాంటి పుస్తకాలు కొనాలి. ఆయా సబ్జెక్టుల్లో ఏ సిలబస్ చదవాలి. ఇలా అనేక సందేహాలు విద్యార్థులతోపాటు తల్లిదండ్రులను వేధిస్తుంటాయి. వీటన్నింటికీ పరిష్కారం కోసం ఎక్కువ మంది కోచింగ్‌కు సెంటర్లను ఆశ్రయిస్తుంటారు. అక్కడ వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటితో సంబంధం లేకుండా ప్రభుత్వ రంగ సమాచారాన్ని, కోచింగ్‌కు మ్యాడ్‌గై యాప్ రూపంలో వచ్చేసింది. అది విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుందో 'న్యూస్‌టుడే' కథనం.

ఇలా ఓపెన్..: ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ద్వారా గూగుల్‌లో మ్యాడ్‌గై లాబ్స్ యాప్ అని టైప్ చేస్తే ఓపెన్ అవుతుంది. పేరు, ఇతర వివరాలు అడుగుతుంది. అవి నమోదు చేసిన తర్వాత ఓటీపీ (వన్ టైమ్ పాస్ వర్డు) వస్తుంది. దానిని వినియోగించిన తర్వాత యాప్ పూర్తిగా డౌన్‌లోడ్ అవుతుంది. ఒకసారి డౌన్‌లోడ్ అయిన తర్వాత ఈ యాప్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చు.

తెలుగులోనూ సమాచారం..: యాప్‌లో ఇంగ్లిష్, తెలుగు, తమిళం, కన్నడ భాషలలో సమాచారం అందుబాటులో ఉంది. జాతీయ స్థాయి ఉద్యోగాలు అయితే ఆంగ్లంలో, కర్ణాటకలోని ఉద్యోగాలు అయితే కన్నడంలో, తెలుగు రాష్ట్రాల ఉద్యోగాల కోసం తెలుగులో మెటీరియల్ సిద్ధంగా ఉంటుంది. ఆయా పోటీ పరీక్షలను అనుసరించి ఏ విధంగా సాధన చేయాలో పూర్తిగా తెలియజేస్తుంది. దానికి కావాల్సిన మెటీరియల్ కూడా అందుబాటులో ఉంటుంది. ఒక పోటీ పరీక్షకు సంబంధించి గ్రూప్‌లో మనం రిజిస్టర్ అయిన తర్వాత నియమబద్ధ సాధన, అటుపై ఆన్‌లైన్ పరీక్షలు కూడా నిర్వహిస్తోంది.

ప్రతిభ ఏ స్థాయిలో ఉందో చెబుతుంది..: మన గ్రూపులో మనం ఏ స్థాయిలో ఉన్నామో తెలియజేస్తుంది. సాధన బాగుందా, బాగాలేదా? ఇంకా మెరుగుపడాలా? అన్న విశ్లేషణ కూడా చెబుతుంది. సందేహాలు ఉంటే నిర్ధారిత సమయంలో వాటిని సంధించి, సమాధానాలు సైతం తెలుసుకోవచ్చు. దాదాపు ఎక్కువ సమాచారం ఉచితంగా లభిస్తుంది. అదనపు సమాచారం మాత్రం పరిమితంగా నామమాత్రపు రుసుం (రూ.99, రూ.199) చెల్లించాలని యాప్ కోరుతుంది. ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. ఆ సమాచారం కావాలనుకుంటే చెల్లించవచ్చు.. లేదంటే లేదు. ఇది పూర్తిగా మన ఇష్టమే. ఈ యాప్ నిరుద్యోగులకు వరంలా ఉంది.

విద్యార్థులకు ఉపయోగం

– ఎల్.మంజులాదేవి, ప్రిన్సిపల్, కాకతీయ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, హన్మకొండ



మ్యాడ్‌గై యాప్ చాలా బాగుంది. మా కళాశాలలో చాలామంది విద్యార్థులు దీనిని ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల సమాచారం ఇందులో ఉంటుంది. సాధారణంగా పోటీ పరీక్షల మెటీరియల్ కొనుగోలు చేయాలంటే వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. ఈ యాప్ ద్వారా ఆ సమస్య చాలా వరకు తీరుతుంది.

పోటీ పరీక్షలకు అనుకూలం

–ఓ.సౌమ్య, బీఎస్సీ తృతీయ సంవత్సరం



నేను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. మ్యాడ్‌గై యాప్ చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకున్నాను. ఉద్యోగ సమాచారంతోపాటు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ తెలుసుకుంటున్నాను. ఎంతో ఉపయోగపడుతుంది.



ప్రతి మనిషికి నిత్యం ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి. ప్రమాదాలు, అవరోధాలు, నేరాలు, ఇలా ఎన్నో చట్టవ్యతిరేక కార్యక్రమాలు తరసపడుతుంటాయి. అవసరానికి స్పందించే నాథుడే ఉండడు. కరెంటు లేక కష్టాలు, మున్సిపాలిటీ సమస్యలు... ఎవరికి తెలియజేయాలి. అర్హత ఉన్నా అందని సంక్షేమం ఎవరికీ చెప్పుకోవాలి. తమ సమస్యలు నేరుగా చెప్పుకునేందుకు అందుబాటులో ఎవరూ లేకుంటే ఏం చేయాలి? వీటి కోసమే టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులోకి వచ్చాయి. నేడు ప్రతి ఒక్కరి వద్ద సెల్‌ఫోన్ ఉంటుంది. రూపాయి ఖర్చు లేకుండా టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయంతోపాటు పలు అంశాలను తెలుసుకునేందుకు అవకాశముంది. అలాంటి టోల్ ఫ్రీ నంబర్లపై 'న్యూస్‌టుడే' కథనం. –న్యూస్‌టుడే, జులైవాడ

సమస్యా.. ఫోన్ చేయండి..!

● అందరికీ అందుబాటులో టోల్‌ఫ్రీ నంబర్లు
● వివిధ శాఖలను సంప్రదించే అవకాశం

బాలల సంరక్షణకు

ప్రస్తుతం బాలల సంరక్షణ అవసరంగా మారింది. వీరికి విద్యావకాశాలు ఉండవు. బస్టాండు, రైల్వే స్టేషన్, హోటళ్లు, వివిధ దుకాణాలలో వీరికి వెట్టి చాకిరి తప్పడం లేదు. బాలల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతుంది. అయినా నేటికీ బాల కార్మికులను మనం చూస్తూనే ఉన్నాం. దీనిని దూరం చేయాలన్నా, చిన్నారుల హక్కులను కోల్పోతున్నా చైల్డ్‌లైన్ సంస్థ టోల్ ఫ్రీ నంబరు 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.

పోలీస్ శాఖ

ఎక్కడైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, హక్కులకు భంగం కలిగినా ప్రజల భద్రతకు భంగం వాటిల్లినా ఏం చేయాలి? తక్షణమే పోలీసులకు సమాచారమివ్వాలి. వెంటనే 100 నంబరుకు ఫోన్ చేస్తే చాలు పోలీస్ యంత్రాంగం మీ ముందుంటుంది.

పాస్‌పోర్ట్ సమస్యకు : 18002581800



ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక చాలా మంది విదేశాలలో ఉద్యోగాల కోసం వెళ్తుంటారు. విదేశీ కంపెనీలు మన వాళ్లను ఆహ్వానిస్తాయి. ఇలా విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు ఉండాలి. దళారుల మాయలో పడితే నష్టం జరుగుతుంది. పాస్‌పోర్టు వచ్చాక మిస్సైతే ఈ నంబరుకు ఫోన్ చేయొచ్చు.

ప్రమాద సమయంలో


దివంగత ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలలో 108 వాహనం ఒకటి. ఈ అంబులెన్స్ ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలుపుకోగలుగుతున్నారు. ఈ సేవలు కావాలంటే మన సెల్‌ఫోన్‌లో పైసా లేకపోయినా ఈ నంబర్‌కు కాల్ చేయొచ్చు. అరగంట వ్యవధిలో ఈ వాహనం ఘటన స్థలంలో ఉంటుంది.

ఉపాధి హామీ పథకం 18002001001

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు లేకున్నా ఇబ్బంది పడాల్సిన పనిలేదు. అధికార పార్టీ వాళ్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. యంత్రాలు పెట్టి మట్టి పనులు చేస్తూ కూలీల కడుపు కొడితే నేరుగా టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేయొచ్చు.



విద్యుత్తు సమస్య కు 1912



విద్యుత్తు కష్టాలకు కాలాలతో పని లేకుండా పోతుంది. గతంలో వేసవిలో కరెంటు సమస్య ఉండేది. ఇప్పుడు అన్ని కాలాలలో ఈ సమస్య ఉంటుంది. 24 గంటల కరెంటు కల్పిస్తున్న లో వోల్టేజీ సమస్యలు, వీధి దీపాలు వెలుగకపోవడంలాంటి సమస్యల కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

వైద్య సేవలు : 04039565339



తెలంగాణ ప్రభుత్వ ఆస్పత్రిలలో వైద్యసేవలు, వసతులు సంతృప్తికరంగా లేకపోయినా, రోగ నిర్ధారణ సేవలు సక్రమంగా లేకపోయినా, ఔషధాల సరఫరా, సిబ్బంది ప్రవర్తన సరిగా లేకపోవడం, పరిసరాలు, మరుగుదొడ్ల శుభ్రత లోపించడం, ఆసుపత్రిలో తలెత్తే తదితర సమస్యలకు ఈ నంబరులో సంప్రదించవచ్చు.

మీసేవ కేంద్రాలు 1100

మీ సేవ కేంద్రాలలో సేవలు సరిగా అందించకపోయినా, ఎక్కువ రుసుం తీసుకున్నా లోపాలు ఎదురైనా నేరుగా ఈ నంబరుకు తెలియజేయవచ్చు. పరిష్కారాలు పొందవచ్చు.

ఆడ పిల్లల సంరక్షణకు : 18001801072



ఆడపిల్లల సంరక్షణకు వారి చదువుల నిమిత్తం ప్రధాని నరేంద్రమోదీ బేటీ బచావో... బేటీ పడావో.. అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆడ పిల్లలను చులకన చేసి, గర్భంలోనే తుంచేయాలనుకునే విద్రోహుల ఆటను ఈ నంబరు ద్వారా కట్టించవచ్చు.

ఆర్టీసీ సేవలకు : 18002004599

ఆర్టీసీ సేవల్లో లోపాలు, ఇతర సౌకర్యాల లోటుపాట్లను దీని ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఇది నేరుగా సంబంధిత ఉన్నతాధికారులకు చేరుతుంది.

అగ్ని ప్రమాదాలు జరిగితే : 101

అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ఆయా ప్రాంతాలకు దగ్గరగా ఉన్న అగ్ని మాపక కేంద్రాల ఫోన్ నంబర్లు తెలియకపోవచ్చు. ఈ సమయంలో ఈ నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు. సకాలంలో అగ్నిమాపక సేవలు మన ముందుంటాయి.

గొర్రెల పంపిణీ : 18004253424

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గొర్రెల పెంపకం పథకంలో అవకతవకలున్నా, పారదర్శకత లోపించినా, లబ్ధిదారులు గొర్రెలను ఇతరులకు అమ్ముకున్నా ఈ నంబర్‌కు చెప్పొచ్చు.

ఎలక్షన్ కమిషన్ : 1950

ఓటరు నమోదు రిజిస్ట్రేషన్, ఎన్నికల సమయంలో అవకతవకలకు పాల్పడితే, ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఎలాంటి పొరపాట్లు జరిగినా, ఓటరు సంబంధిత వివరాలకు ఈ నంబరును సంప్రదించవచ్చు.

విద్యాశాఖ : 18004257462


ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సేవలకు, వారికి అందాల్సిన అన్నిరకాల సేవల వివరాలు తెలుసుకునేందుకు ఈ నంబరుకు చేయొచ్చు.

ఆధార్ సేవ : 18003001947

ప్రతి ఒకరికి ఇప్పుడు ఆధార్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం. ఎలాంటి సేవలు పొందాలన్నా ఇది కావలసిందే. అలాంటి ఆధార్‌కు సంబంధించిన సందేహాలను ఈ నంబరు ద్వారా తెలుసుకోవచ్చు.

హైదరాబాద్‌కు వెళ్లిన సీఐలు

తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధం



వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే : పోలీసు శాఖలో వరంగల్ రేంజ్, కమిషనరేట్ పరిధిలో సీఐ నుంచి డీఎస్పీలు పదోన్నతుల కోసం గత కొంతకాలంగా రగడ నడుస్తోంది. గత ఆరు నెలలుగా ఇదిగో పదోన్నతులు, ఆదిగో పదోన్నతులంటూ ప్రభుత్వం ఎటూ తేల్చకుండా నాన్చుతోంది. దీనిపై తాడో పేడో తేల్చుకునేందుకు శనివారం సీఐలు మూకుమ్మడిగా హైదరాబాద్‌కు తరలివెళ్లారు. హైదరాబాద్‌లో పలువురు పోలీసు అధికారులను కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ప్రభుత్వ శాఖలలో ఆరేళ్లు పూర్తి చేస్తే పదోన్నతి లభిస్తుంది. దీని ప్రకారం వీరికి అదనపు ఎస్పీలుగా వచ్చే అవకాశముంది. చిన్న తప్పిదంతో వీరు సీఐలుగానే విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1991, 1992లో పోలీసుశాఖలో ఉద్యోగంలో చేరిన తర్వాత సీఐలుగా మాత్రమే పదోన్నతులు పొందారు. తర్వాత ఎలాంటి పదోన్నతి లభించలేదు. దీంతో వారు మానసికంగా కుంగిపోతున్నారు. ఈ బ్యాచ్‌కు చెందిన వారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 70 మంది ఉన్నారు.

సీఐలుగా పదోన్నతి వచ్చినా ఫలితం లేదు..

వీరు ఎస్సైల నుంచి సీఐలుగా పదోన్నతి పొందిన చేసేది మాత్రం అదే ఉద్యోగం. ఎందుకంటే గతంలో పోలీసుస్టేషన్లలలో ఎస్సైలు ఎస్‌హెచ్‌వోలుగా ఉండేవారు. వీరు పదోన్నతులు పొందిన తర్వాత పోలీసు స్టేషన్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఇన్‌స్పెక్టర్లను ఎస్‌హెచ్‌వోలుగా ప్రభుత్వం జీవో విడుదల చేసింది. వీరు పదోన్నతి పొందినా అదే ఉద్యోగం చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో చాలా వరకు సీఐలు ఎస్‌ఎచ్‌వోలుగానే ఉన్నారు. ఉద్యోగం చేసిన తృప్తి లేకుండా పోతుందని పలువురు అధికారులు వాపోతున్నారు. ప్రస్తుతం సీఐలుగా పని చేస్తున్న వారిలో సర్వీస్ కూడా తక్కువగా ఉంది. ఇందులోనూ కొంత మంది మూడేళ్లలో పదవీ విరమణ పొందే అవకాశముంది. డీఎస్పీగా పదోన్నతి పొంది పదవీ విరమణ పొందితే తృప్తి ఇస్తుందని పలువురు అధికారులు అంటున్నారు.

సమర్థమైన ఎస్సై బ్యాచ్

పోలీసుశాఖలో 1991, 1992లో ఎస్సైలుగా ఉద్యోగంలో చేరిన వారు ప్రతికూల పరిస్థితులలో ఉద్యోగాలు చేశారు. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నక్సల్స్ సమస్య చాలా వరకు ఉండేది. వారిని అణ చి వేసేందుకు పలువురు పోలీసు అధికారులు ఈ బ్యాచ్‌లకు చెందిన వారికి బాధ్యతలు అప్పగించేవారు. ఇదే బ్యాచ్‌కు చెందిన సంజీవ్, రఘు ఇద్దరు ఎస్సైలు నక్సల్స్ కాల్పుల్లో మరణించారు. మరికొంతమంది ఇతర కారణాలతో మరణించారు. పలు ఎన్‌కౌంటర్లను ఎదుర్కొన్నారు. అటవీ ప్రాంతాలలో పనిచేసిన అనుభవం వీరికి ఉంది. ప్రాణాలకు తెగించి ఉద్యోగం చేసిన అధికారులపై ప్రభుత్వం కనికరం చూపించడంలేదని పలువురు అధికారులు అంటున్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో వీరు సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని పలువురు ఉన్నతాధికారులు ఇప్పటికీ అంటుంటారు. ఇంత చేసినా పదోన్నతులు రాకపోవడంపై తీవ్ర నిరాశ నిస్పృహాలకు గురవుతున్నారు.

వచ్చినట్లే వచ్చి వెనక్కి..

ఆరు నెలల కిందట సీఐల నుంచి డీఎస్పీలుగా 120 మందికి పదోన్నతులు వస్తాయని పోలీసుశాఖ పరంగా అన్ని చర్యలు పూర్తయ్యాయి. ఉత్తర్వులు రెండు రోజులలో వెలువడుతాయని సీఐలు చాలా మంది కొత్త యూనిఫాం, దుస్తులను కుట్టించుకున్నారు. టోపీ, లాఠీలను సైతం కొనుగోలు చేశారు. బంధువులకు, స్నేహితులకు చెప్పుకున్నారు. త్వరలోనే డీఎస్పీగా కనిపిస్తామని మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. కానీ ఇప్పటి వరకు వారికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ కాలేదు. కొనుక్కున బట్టలు బీరువాలకే పరిమితమయ్యాయి. తెలిసిన వారు మాత్రం వారు బయట కనిపిస్తే ఏమైంది డీఎస్పీ అయ్యారా. ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు? సమాధానం చెప్పుకోలేక ఉత్తర్వులు రాలేదు. జాప్యం జరుగుతుందని దాట వేస్తున్నారు. వచ్చినట్ల వచ్చి వెనక్కి పోవడంతో చాలామంది సీఐలు ఉద్యోగం చేయడంలో విముఖత చూపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఏ ప్రభుత్వశాఖలో ఉండదనవి పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమపై నిర్ణయం తీసుకోవాలని పలువురు అధికారులు అంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



రహదారిపై నుంచి బస్సును తొలగిస్తున్న దృశ్యం

చిన్నపెండ్యాల(చిల్పూర్), న్యూస్‌టుడే: కారు, ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల శివారులో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. హన్మకొండ నుంచి జఫర్‌గఢ్ మండలం తమ్మడపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సును, హైదరాబాద్ నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. కారు డ్రైవర్ రాజుకు కాళ్లు చేతులు విరిగాయి. కారులో ప్రయాణిస్తున్న కందాల సుధాకర్, ఆయన భార్య రవళికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పంపించారు. ఎస్సై కరుణాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను జేసీబీతో తొలగించారు. వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. వరంగల్ 1 ఆర్టీసీ డిపో మేనేజర్ భూపతిరెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

రెండుగా విడిపోయిన గూడ్స్ రైలు

పుష్‌పుల్‌కు అంతరాయం

డోర్నకల్, న్యూస్‌టుడే: డోర్నకల్ జంక్షన్-మహబూబాబాద్ రైల్వేస్టేషన్ల మధ్య శనివారం ఓ గూడ్స్ రైలు రెండుగా విడిపోయింది. ఈ కారణంగా కాజీపేట-డోర్నకల్ మధ్య నడిచే పుష్‌పుల్ ప్యాసింజర్ రైలుకు అంతరాయం కలిగింది. గుండ్రాతిమడుగు రైల్వేస్టేషన్‌లో అరగంట సమయం పాటు ఈ రైలును నిలిపివేశారు. వరంగల్ నుంచి వస్తున్న గూడ్స్ రైలులో గుండ్రాతిమడుగు స్టేషన్ దాటాక ఉదయం 8.10 గంటల సమయంలో సాంకేతిక లోపం ఏర్పడింది. కొన్ని వ్యాగన్లతో పాటు ఇంజిన్ ముందుకు వెళ్లిపోగా గార్డు బోగీ సహా మరికొన్ని వ్యాగన్లు వెనకాలే ఉండిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన లోకో పైలెట్, కోపైలెట్, గార్డు విడిపోయిన గూడ్స్‌ను కొద్దిసేపటి తర్వాత సరిచేసుకుని వ్యాగన్లను అనుసంధానం చేశారు. ఈ నేపథ్యంలో గూడ్స్ వెనుకగా వస్తున్న పుష్‌పుల్‌ను 30 నిముషాల పాటు నిలిపివేశారు. డోర్నకల్ స్టేషన్‌కు ఈ రైలు 8.50 గంటలకు రావాల్సి ఉండగా 9.40 గంటలకు వచ్చింది. వర్షం కురుస్తున్న సమయంలో రైలును నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సాంకేతిక లోపంతో రెండుగా విడిపోయిన గూడ్స్ రైలు డోర్నకల్ జంక్షన్‌కు చేరుకున్నాక సీ అండ్ డబ్ల్యూ సిబ్బంది పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారు.

అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకుపోయిన కారు



బొల్లికుంట(సంగెం), న్యూస్‌టుడే: అతివేగంతో మూల మలుపు వద్ద అదుపు తప్పడంతో దారి ప్రక్కన ఉన్న హోటల్‌లోకి కారు దూసుకుపోయిన సంఘటన శనివారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలో చోటు చేసుకుంది. ప్రధాన కూడలిలోని మూల మలుపు వద్ద కారు అదుపుతప్పడంతో హోటల్‌లోకి దూసుకు పోవడంతో గోడలు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టంగాని, గాయాలుగానీ కాలేదని స్థానికులు తెలిపారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



మధు (పాతచిత్రం)

శామీర్‌పేట(జనగామ రూరల్), న్యూస్‌టుడే: ఓ ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జనగామ జిల్లా శామీర్‌పేటలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బనుక రాజు, రాజవ్వ దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కుమారుడు బనుక మధు (17) శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూలీ పనులకు వెళ్లిన తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూసే సరికి కుమారుడు శవమై కనిపించడంతో వారు కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడు ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్‌మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

తల్లిదండ్రుల చెంతకు అదృశ్యమైన బాలికలు

కురవి, న్యూస్‌టుడే: తీజ్ పండుగ కోసం ఏర్పాటు చేసిన మంచె నుంచి అదృశ్యమైన ఇద్దరు మైనర్ బాలికలను ఎట్టకేలకు పోలీసులు పట్టుకొచ్చి శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. మండలంలోని నేరడ శివారు చీమ్లాతండాకు చెందిన దారావత్ అనీత, భూక్య రేణుకలు ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున చెప్పకుండా అదృశ్యమైన విషయం పాఠకులకు తెలిసిందే. కురవి ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. వ్యవసాయం పనులు, కూలికి పంపుతున్నారనే ఉద్దేశ్యంతో ఇద్దరు బాలికలు తట్టుపల్లి నుంచి పాల వ్యానులో మహబూబాబాద్‌కు వెళ్లారు. అక్కడి నుంచి రైల్లో కరీంనగర్ వెళ్లి అదే రోజు తిరుపతి చేరుకున్నారు. వారం రోజుల పాటు అక్కడ ఆలయంలో నిత్య అన్నదానం చేస్తూ అక్కడే గడిపారు. ఇద్దరికి తల్లిదండ్రులు గుర్తుకు రావడంతో శుక్రవారం రాత్రి హన్మకొండలో అనిత అనే బాలిక సోదరి సరిత ఇంటికి చేరారు. అక్కడికి వచ్చారన్న సమాచారంతో పోలీసులు చేరుకుని వారిని పట్టుకున్నారు. ఇద్దరిని 1098 ఛైల్డ్‌లైన్ స్వచ్ఛంద సంస్థ బృందానికి అప్పగించారు. అక్కడి నుంచి తండాలో ఉన్న బాలికల మహబూబాబాద్ జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనీన సమక్షంలో తల్లిదండ్రులైన దారావత్ కిషన్, సాంకు, భూక్య జ్యోతి, నరసింహాకు అప్పగించారు. ఈ సందర్భంగా స్వర్ణలత లెనీన మాట్లాడుతూ ఇద్దరిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. తండాకు చెందిన గిరిజనులు బాలికలను చూసేందుకు తరలివచ్చారు. ఛైల్డ్‌లైన్ ప్రొటెక్షన్ అధికారి ఎస్. ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ మాధవి పాల్గొన్నారు..



బాలికలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు, తహసీల్దార్ సంజీవ

వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల తనిఖీలు

నాని ఆసుపత్రి సీజ్... వినాయక దవాఖానా రిజిస్ట్రేషన్ రద్దు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి నాని పిల్లల ఆసుపత్రిలో ఓ మహిళకు గర్భస్రావం చేస్తూ వైద్య సిబ్బంది పట్టుబడిన విషయం విదితమే. ఈ క్రమంలో శనివారం డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో అశోక్‌కుమార్ నాని ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిని సీజ్ చేశారు. అంతకుముందే పట్టణ ఎస్సై రవీందర్ నాని ఆసుపత్రిలో రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో స్వర్ణ థియేటర్ సమీపంలోని వినాయక ఆసుపత్రిని డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు.. ఆమె తనిఖీలో ఆసుపత్రిలో అర్హత కలిగిన వైద్యులు లేకపోవడం, ల్యాబ్‌కు సంబంధించిన అనుమతులు లేనట్లు తెలిసింది. బిర్రు ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి పేరుతో నడుస్తున్న ఈ ఆసుపత్రిలో ఆర్ఎంపీ వైద్యుడు, అర్హత లేని నర్సులు, ఇతర సిబ్బంది పని చేస్తున్నట్లు తనిఖీలో వెల్లడైంది. ఆసుపత్రిలో కొందరు వైద్యురాళ్లు పని చేస్తున్నట్లు చెప్పుకుని ఆసుపత్రిలో ప్రసవాలు, ఇతర శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తేలింది. ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన అనంతరం డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి విలేకర్లతో మాట్లాడుతూ వినాయక ఆసుపత్రిలో వైద్యులు లేరని, నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిని నడుపుతున్నాన్నారు. ఆసుపత్రికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకుని రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో సిజేరియన్ ద్వారా ప్రసవాలు పొందిన ఐదుగురికి ప్రభుత్వ వైద్యులతో చికిత్స అందజేస్తామని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేసిన అనంతరం వినాయక ఆసుపత్రి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వినాయక ఆసుపత్రి నిర్వాహకుడిని ప్రశ్నిస్తున్న డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి

వరంగల్ జైలు నుంచి పాకిస్థాన్ ఖైదీ విడుదల

అబిడ్స్ పోలీసులకు అప్పగింత



వరంగల్ కేంద్ర కారాగారం నుంచి బయటకొస్తున్న పాకిస్థాన్ ఖైదీ హర్షద్ మాలిక్

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: వరంగల్ కేంద్ర కారాగారంలో గూఢచార్యం కేసులో శిక్షణ పూర్తి చేసుకున్న పాకిస్థాన్‌కు చెందిన ఖైదీ విడుదల అయ్యాడు. శనివారం ఉదయం కేంద్ర కారాగారం నుంచి హైదరాబాద్ హబిడ్స్ పోలీసులు హర్షద్ మాలిక్‌ను భారీ బందోబస్తు మధ్య హైదరాబాద్‌కు తరలించారు. అక్కడి నుంచి పాకిస్థాన్ వాఘా సరిహద్దుకు తీసుకెళ్లి హర్షద్ మాలిక్‌ను వదిలి వేస్తారు. ఆయన అక్కడి నుంచి పాకిస్థాన్‌కు వెళ్లాల్సి ఉంటుంది. జైలు నుంచి విడుదలయ్యే సమయంలో అధికారులు హర్షద్ మాలిక్‌కు అవసరమైన వైద్య పరీక్షలు చేసి, ఆయన సంపాదించుకున్న నగదును అందజేశారు. జైలు నుంచి బయటకు వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరిని అప్యాయతగా చూశాడు. ఇన్ని రోజులు భారతదేశం జైలులో ఉన్నానని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారని, చివరకు తన దేశానికి వెళ్లాల్సి వస్తుందని తోటి ఖైదీలతో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అధికార కార్యక్రమాలు పూర్తయిన తర్వాత అధికారులు హర్షద్ మాలిక్‌ను అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

కుండపోత!

వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాలు శనివారం తడిసి ముద్దయ్యాయి.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది.. వాగులు, వంకలు ఉరకలెత్తాయి.. చెరువులకు మత్తళ్లు పడ్డాయి... కాజ్‌వేలపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది..

-న్యూస్‌టుడే, యంత్రాంగం


జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నవాబుపేట వద్ద పొంగి ప్రవహిస్తున్న చలివాగు


జయశంకర్ జిల్లా గణపురం-ధర్మారావుపేట మధ్య..



వరంగల్ అండర్‌బ్రిడ్జి వద్ద ఆగిపోయిన కారును నెడుతున్న స్థానికులు


జయశంకర్ జిల్లా ములుగు మండలంలో తెగిన రాయనిగూడెం-దుబ్బగూడెం రోడ్డు


ఏటూరునాగారం గోగుపల్లి వద్ద కొట్టుకుపోయిన జీడివాగు కాజ్‌వే


ఏటూరునాగారం మండలంలో పొంగి ప్రవహిస్తున్న దయ్యాలవాగు



వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలంలో మత్తడి పోస్తున్న కోగిల్వాయి చెరువు


ములుగు-దేవగిరిపట్నం మార్గంలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న దస్రుమాటు వాగు


ములుగులో ఇంటిలోకి చేరిన నీటిని బయట పోస్తున్న మహిళ


జయశంకర్ జిల్లా వెంకటాపూర్ సమీపంలో గండిపడిన వీరప్పకుంట


పరకాల శివారులో చెక్‌డ్యాంపై నుంచి పొంగి ప్రవహిస్తున్న చలివాగు


వరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి వాగు వద్ద...


వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్‌లో నివాస గృహాల మధ్య చేరిన వరద నీరు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పస్రా పోలీసుస్టేషన్ సమీపంలో పొంగి ప్రవహిస్తున్న సల్లొర్రె


జయశంకర్ భూపాలపల్లి జిల్లా పస్రా గ్రామ పొలిమేరలో పొంగి ప్రవహిస్తున్న గుండ్లవాగు

వర్షపాతం ఇలా..

ఐదు జిల్లాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వర్షపాతం (పెరిగే వీలుంది) ఇలా...

జయశంకర్ జిల్లాలో..

మండలం	వర్షపాతం (మిమీలలో)
ఏటూరునాగారం	78.7
కన్నాయిగూడెం	71.3
వాజేడు	63.4
మంగపేట	55.6
గోవిందరావుపేట	49.6
ములుగు	38.3
వెంకటాపూర్	37.3
భూపాలపల్లి	35.1
గణపురం	34.1
మహాముత్తారం	32.2
రేగొండ	29.0
మహదేవ్‌పూర్	27.3
మల్హర్‌రావు	25.2
కాటారం	24.3
పలిమెల	22.4
చిట్యాల	16.9
మొగుళ్లపల్లి	14.6
టేకుమట్ల	13.3

వరంగల్ రూరల్ జిల్లాలో..

నల్లబెల్లి	46.2
ఖానాపురం	37.2
శాయంపేట	29.4
దుగ్గొండి	29.2
చెన్నారావుపేట	25.4
పరకాల	23.0
ఆత్మకూరు	22.4
నర్సంపేట	21.8
గీసుకొండ	20.2
సంగెం	17.4
పర్వతగిరి	15.4
నెక్కొండ	14.8
రాయపర్తి	10.4

వరంగల్ అర్బన్ జిల్లాలో..

వరంగల్	15.6
హన్మకొండ	12.6
కాజీపేట	12.6
హసన్‌పర్తి	10.0

మహబూబాబాద్ జిల్లాలో..

గంగారం	35.5
బయ్యారం	28.2
కొత్తగూడ	27.4
కురవి	23.0
నర్సింహులపేట	23.0
గూడూరు	24.4
తొర్రూరు	22.7
దంతాలపల్లి	24.0
చిన్నగూడూరు	24.0
మరిపెడ	22.0
నెల్లికుదురు	21.6
మహబూబాబాద్	16.6
డోర్నకల్	17.0
కేసముద్రం	16.2
గార్ల	15.4

జనగామ జిల్లాలో..

నర్మెట్ట	20.4
తరిగొప్పుల	19.0
జనగామ	16.7
చిల్పూర్	13.2
స్టేషన్‌ఘన్‌పూర్	13.2
లింగాలఘనపురం	13.5
పాలకుర్తి	11.7
రఘునాథపల్లి	12.8

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్



1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్

27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.
ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.
iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).
iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...


చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- **వాడపర్తి, నవచరణ్ రాయుడు,** గొల్లలవలస

ఏమిటిది?

DOOR

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!

విదేశం... విశేషం!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస్ టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీఏ పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: జతను పట్టుకోండి: 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

దివ్యాంగుల సంకల్ప బలం అభినందనీయం

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా కేంద్రంలోని దివ్యాంగులు సోలార్ దీపాల తయారీలో ముందడుగు వేయడం అభినందనీయమని, వారి సంకల్ప బలానికి ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సాహం అందజేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ పరిధిలోని ఉషోదయ దివ్యాంగుల సొసైటీ



దివ్యాంగుల సొసైటీ సభ్యులతో ఉప ముఖ్యమంత్రి తదితరులు

సభ్యులు తయారు చేస్తున్న సోలార్ దీపాల తయారీని శనివారం స్థానిక డీడబ్ల్యూవో కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మ, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీదేవసేనలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉషోదయ దివ్యాంగుల సొసైటీ సభ్యులు తయారు చేసిన సోలార్ దీపాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. వారిలో ఈ ఆలోచన కలిగించిన జిల్లా కలెక్టర్ శ్రీదేవసేనను ఆయన అభినందించారు. దివ్యాంగులు ఎంతో గొప్ప సంకల్ప బలంతో సోలార్ దీపాల తయారీపై శిక్షణ తీసుకుని సొంతంగా మార్కెటింగ్ చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పరంగా వారికి మరింత మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సొసైటీ సభ్యులను కడియం శ్రీహరిని పూలమాలతో సన్మానించారు. అనంతరం డీడబ్ల్యూవో కార్యాలయ ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోశారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ గాంధీనాయక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పద్మజారమణ, ఏసీపీ పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన

అర్బన్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండల తహసీల్దార్ కిరణ్‌ప్రకాశ్‌పై దాడికి యత్నించి పరుష పదజాలంతో దూషించిన విషయమై నిరసిస్తూ శనివారం అర్బన్ జిల్లా డీఆర్‌వో కార్యాలయం ముందు తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. విధులు బహిష్కరించి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు అకారణంగా పరుష పదజాలంతో దూషించినందున సర్పంచి రాజయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘం నేతలు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆందోళనలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రాజ్‌కుమార్, ఆర్.శ్రవణ్‌కుమార్, తెలంగాణ తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడు కిరణ్‌ప్రకాశ్‌లతోపాటు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు కేయూకు పనిదినం

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయానికి ఆదివారం సెలవు ఉండదని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కేయూలో న్యాక్ బృందం పర్యటించనున్న నేపథ్యంలో ఉద్యోగులు, అధ్యాపకులు ఆదివారం విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అన్ని విభాగాలకు, కార్యాలయాలకు ఆదివారం పనిదినం అని ఆయన పేర్కొన్నారు. అందరు ఈ విషయాన్ని గమనించి సకాలంలో కార్యాలయాలకు హాజరుకావాలని తెలిపారు.

డీసీఈబీ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

ఉత్తర్వులు జారీ చేసిన నూతన బోర్డు

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కామన్ పరీక్షల బోర్డు(డీసీఈబీ)కు సంబంధించి ఫీజు షెడ్యూల్‌ను డీసీఈబీ శనివారం విడుదల చేసింది. దీనికి సంబంధించి డీసీఈబీ ఛైర్మన్ యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వరంగల్ కేంద్రంగా సాగిన డీసీఈబీ పరిపాలన నూతన జిల్లా ఏర్పాటు అనంతరం ఇటీవలే స్థానికంగా డీసీఈబీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మొదటగా డీఈవో కార్యాలయంలోనే డీసీఈబీని ఏర్పాటు చేయగా, ప్రస్తుతం కోర్టు ఎదురుగా ఉన్న మండల విద్యావనరుల కేంద్రంలో డీసీఈబీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. డీసీఈబీ ఫీజులను చెల్లించేందుకు ఇటీవలే ఛైర్మన్, కార్యదర్శి పేరున బోర్డు హైదరాబాద్ రహదారిలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఖాతాను తెరిచారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యాలు ఛైర్మన్, కార్యదర్శి పేరిట జనగామలో చెల్లుబాటు అయ్యేలా వారి వారి పాఠశాలల ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. నగదు రూపంలో ఫీజులు చెల్లించరాదని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో వాడే బయట కొనుగోలు చేసిన రికార్డు షీట్లు ఇక నుంచి వాడకూడదని బోర్డు నిర్ణయించింది. డీసీఈబీ ద్వారా ఇచ్చిన రికార్డు షీట్లను మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. నిర్ణీత రుసుమును చెల్లించి రికార్డు షీట్లు పొందాలని, దానికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. నిర్ణీత రుసుము చెల్లించి బోర్డు ద్వారా బదిలీ ధ్రువీకరణ పత్రముల(టీసీ) పుస్తకాలు సెప్టెంబరు 15 నుంచి పొందాలని పాఠశాలలకు సూచనలు చేశారు. సంగ్రహణాత్మక మూల్యాంకనం-1, సంగ్రహణాత్మక మూల్యాంకనం-2 పరీక్షల ఫీజులు చెల్లించిన అనంతరం ఆయా పాఠశాలలు నిర్ణీత గడువులోగా డూప్లికేట్ చలానా, విద్యార్థుల సంఖ్య వివరాలను డీసీఈబీ కార్యాలయంలో అందించి 'నో డ్యూ' సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి చలానా ఫారం, విద్యార్థుల సంఖ్యను తెలిపే ఫారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో ఉంచనున్నారు. ఫీజుల చెల్లింపులో ప్రధానోపాధ్యాయులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు బోర్డు సహాయ కార్యదర్శికి బాధ్యతలను అప్పగించారు.

పరీక్షల ఫీజుల వివరాలు(రూ.ల్లో)

యాజమాన్యం	తరగతులు 6,7,8	తరగతులు 9,10	చివరి తేదీ	అపరాధ రుసుము రూ.100తో..	అపరాధరుసుము రూ.500తో..
ప్రభుత్వ	-	60/-	ఆగస్టు 31	సెప్టెంబరు 11	సెప్టెంబరు 23
ప్రైవేటు	60/-	80/-	ఆగస్టు 31	సెప్టెంబరు 11	సెప్టెంబరు 23

పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులకు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల మండల విద్యాశాఖాధికారుల ద్వారా ప్రతిపాదనలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి ఈనెల 24లోగా పంపించాలని సూచించారు.

నైపుణ్యమైన విద్యతో ఉజ్వల భవిష్యత్తు

డీఈవో యాదయ్య

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: నైపుణ్యంతో కూడిన విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ అన్వేషిక ప్రయోగ నైపుణ్య పరీక్ష-2017ను డీఈవో యాదయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు ప్రయోగాలపై కూడా దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలని సూచించారు. పరీక్షకు జిల్లాలోని 30 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు అన్వేషిక జిల్లా కన్వీనర్ ఆర్.బాలరాజు తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కె.ఎల్ మర్రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎ.మర్రెడ్డి, సభ్యులు లక్ష్మణ్‌జీ, రాంమోహన్, శోధన్‌రెడ్డి, పుల్లారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎల్ఐసీ ఓబీసీ ఉద్యోగుల సమావేశం

బాలసముద్రం, న్యూస్‌టుడే : ఎల్ఐసీ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ డివిజన్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సోమేశ్వరయ్య పేర్కొన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా బాలసముద్రంలోని వరంగల్ డివిజన్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నారని వివరించారు. వరంగల్ ఎస్డీఎం ఏకే.రాత్రే, అసోసియేషన్ ఆలిండియా అధ్యక్షుడు కమల కన్నన్, ఉపాధ్యక్షుడు విశ్వనాథమ్, ఇతర ప్రముఖులు, అధికారులు పాల్గొంటారన్నారు. డివిజన్ పరిధిలోని అసోసియేషన్ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

వరంగల్ అర్బన్ జిల్లా విద్యాధికారి శ్రీనివాసాచారి

కమలాపూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకిత భావం పని చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని వరంగల్ అర్బన్ జిల్లా విద్యాధికారి శ్రీనివాసాచారి అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మానవ వనరుల కేంద్రంలో శనివారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల కనీస ప్రమాణాల (ఎల్ఈపీ) పెంపు, విద్యార్థుల వివరాలతో (ఛైల్డ్ ఇన్ఫో) ఆధార్ అనుసంధానం, మధ్యాహ్న భోజన వివరాలు ఆన్‌లైన్ చేసే అంశాలకు సంబంధించి ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎంవో మనోజ్‌కుమార్, రాష్ట్ర పరిశీలకులు సోమయ్య ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి హాజరై ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 60 పని దినాల్లో వారిని కనీస స్థాయికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం సౌకర్యాలు మెరుగుపరిచినంత మాత్రాన ప్రజలకు నమ్మకం కలగదని, మెరుగైన విద్య అందించినప్పుడే విశ్వాసం పెరుగుతుందన్నారు. అన్ని వృత్తుల్లోకెల్లా గౌరవప్రదమైనది ఉపాధ్యాయవృత్తి అని పేర్కొన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే వృత్తిలో ఉన్న మనం అందరూ గౌరవించేలా పని చేయాలన్నారు. ప్రభుత్వ విద్యార్థుల నమోదులో వరంగల్ అర్బన్ జిల్లా మంచి స్థితిలోనే ఉందని, మరింత మెరుగయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో ఉన్న లోపాలను సవరించి సకాలంలో వందశాతం అనుసంధానం పూర్తి చేసేందుకు ప్రధానోపాధ్యాయులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **పాడుతా తీయగా** (రిపీట్), 10-30: **జబర్దస్త్** (కామెడీ షో) (రిపీట్), 11-30: **జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్).

మధ్యాహ్నం

12-00: **ఆలీతో సరదాగా:** హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: **ఢీ-10** (డాన్స్ షో) (రిపీట్), 02-30: **సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం** (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: **పుష్పక విమానం:** (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 6-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్)07-00: **స్వరాభిషేకం:** సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: **ఈటీవీ న్యూస్,** 9-30: **పాడుతా తీయగా:** (చిరుగళాల స్వర సమరం), 10-30: **స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా..** హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: **స్పెషల్ మూవీ: ఇష్టం** (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ..
'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: **లేడీస్ డాక్టర్** (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: **పవిత్రప్రేమ** (సుధాకర్, జయమాలిని), **మధ్యాహ్నం:** 1-00: మాట్నీ: **తొలివలపు** (గోపీచంద్, స్నేహ), **సాయంత్రం:** 4-00: ఈవినింగ్‌షో: **ఇండియన్ సోల్జర్** (అరుణ్ పాండ్యన్, వినీత), **రాత్రి:** 7-00: ఫస్ట్‌షో: **భక్తజయదేవ** (ఏఎన్నార్, భానుమతి), 10-00: **అపురూపచిత్రాలు:** నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, **ఉ.8.00 : వంటచేయతరమా –** బ్రెడ్ కబాబ్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** మంగుళూర్ బన్స్, **ఉ.11.00 : బాబాయ్ హోటల్ –** సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, **ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00:** ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ **అతిథి, మ.1.30, రా.08.30:** ప్రముఖ రెస్టారెంట్‌లో **ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్** - ఎగ్ పకోడి, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, **మ.2.45: పదండి విందుకు –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** తెరియాకు చికెన్, **సా.5.00: స్నాక్స్ –** టొమాటో పాస్తా, **రా.7.00: మమ్మీస్ కిచెన్ –** మ్యాకోరోని చీజీ బాల్స్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, **రా.10.15: చోటా చెఫ్ –** ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

చిన్నారుల సుఖనిద్ర.. ఆరోగ్యానికి శ్రీరామరక్ష..!

'ఈనాడు-వసుంధర కుటుంబం, ప్యాంపర్స్' అవగాహన సదస్సులో నిపుణుల సూచనలు


మాట్లాడుతున్న డాక్టర్ కల్యాణి, చిత్రంలో 'ఈనాడు' వరంగల్ యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, ప్యాంపర్స్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ మధుసూదన్‌రెడ్డి, ఐసీడీఎస్ అధికారి శైలజాకుమారి


ప్యాంపర్స్ వాడకంపై మెలకువలను వివరిస్తున్న సిబ్బంది

కాశీబుగ్గ, కాజీపేట, న్యూస్‌టుడే: చిన్నారుల సుఖమయ నిద్ర వారి ఆరోగ్యానికి శ్రీరామరక్షని పలువురు వక్తలు వెల్లడించారు. పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలంటే తగినంత నిద్రపోయేలా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. 'ఈనాడు-వసుంధర కుటుంబం, ప్యాంపర్స్ సంయుక్తంగా కాజీపేట ఫాతిమా నగర్‌లోని హోటల్ వైష్ణవి గ్రాండ్‌లో 'మీ చిన్నారి రాత్రి వేళల్లో తరుచూ నిద్రలేస్తోందా?' అంశంపై శనివారం నిర్వహించిన సదస్సులో మహిళా, శిశు సంక్షేమ శాఖ అర్బన్ జిల్లా సంక్షేమ అధికారి శైలజాకుమారి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య విషయంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలు రాత్రి వేళల్లో తరుచూ నిద్రలేవడానికి కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విశ్లేషించారు. ప్యాంపర్స్ సంస్థ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్యాపర్స్ ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించడానికే సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వరంగల్ సీకేఎం ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణురాలు కల్యాణి మాట్లాడుతూ నవజాత శిశువులు రోజంతా నిద్రపోతారని, పెరుగుతున్న క్రమంలో రోజుకు 13 గంటల పాటు నిద్ర అవసరమని చెప్పారు. రాత్రిపూట ఒక్క ఉదుటన లేచి ఏడిస్తే తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని, సాధారణంగా ఆకలితోనే ఏడుస్తారని వెల్లడించారు. మూత్ర విసర్జన తర్వాత కూడ ఏడుస్తారని, జ్వరమొచ్చినా, చెవిలో నొప్పి లేచినా, పాలతో పాటు గాలిని మింగినా ఏడుస్తారని ఆయా సందర్భాల్లో కంగారుపడొద్దని సూచించారు. పిల్లలు పగటి వేళల్లో సంతోషంగా ఉండేలా చూసుకుంటే రాత్రుళ్లు చక్కగా నిద్రపోతారని చెప్పారు. ఈ సందర్భంగా ప్యాంపర్స్ ఎలా ఉపయోగించాలో ప్రతినిధులు సవివరంగా వివరించారు.


సదస్సుకు హాజరైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు

విజేతలకు బహుమతులు..

ప్యాంపర్స్ ఎలా ఉపయోగించాలనే అంశంపై అవగాహన కల్పించిన తరవాత తల్లులకు ప్రశ్నలు సంధించారు. సరైన సమాధానాలు చెప్పిన వారిలో లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపికచేసి బహుమతులు అందించారు. ఉత్తరమ్మ, వరలక్ష్మి, బసికె స్వాతి, ఎస్.అనితలకు కళాంజలి చీరలను బహుమతులుడి అందించారు. ఎస్ఎంఎస్ పోటీలో విజేతలుగా రంజిత్‌కుమార్, రాకేశ్, కె.శిరీషా, దామోదర్, పద్మజ ఎంపికయ్యారు. ప్యాంపర్స్ వినియోగంపై అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చిన రమాదేవి, సౌజన్య, మాధురి, హైనీ సుల్తానా, వెంకటలక్ష్మిలకు బహుమతులు పంపిణీ చేశారు. లక్కీడిప్‌లో బాలభారతం సంచిక వార్షిక విజేతలుగా బాలశ్రీ, జె.నిర్మల (కాజీపేట), మాలతి (జులైవాడ), దోమల కోమల, హేమలత (కాజీపేట దర్గా), బి.అరుణ, అరుణ (హన్మకొండ), పద్మ (శివనగర్), ప్రభావతి (వడ్డేపల్లి), కె.కల్యాణి (పోచమ్మకుంట) బహమతులు అందుకున్నారు. కార్యక్రమానికి మాడిశెట్టి సింధూజ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ, సూపర్‌వైజర్లు బత్తిని రమాదేవి, జంపాల సుజన, రాజ్యలక్ష్మి, నిర్మల, పుణ్యవతి పాల్గొన్నారు.

టైర్లు కావివి.. మృత్యుపాశాలు..!



అసలే వర్షం.. రోడ్లు జలమయం.. ఎక్కడ గుంత ఉందో.. ఎక్కడ నల్లా ఉందో తెలియని ప్రమాదకరమైన పరిస్థితి. చుట్టూ వాహనాల రాకపోకలు.. ఏ వాహనం ఎటుపోతుందో ఎవరికీ తెలియదు. అలాంటి అయోమయ పరిస్థితుల్లో వరంగల్‌లోని ములుగురోడ్ నుంచి సుబేదారిలోని ఓ కార్ల షోరూమ్‌కు ద్విచక్ర వాహనంపై నాలుగు టైర్లతో శనివారం సాయంత్రం ప్రమాదకరంగా ఈ వ్యక్తి ప్రయాణిస్తుండగా 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్ మనిపించింది. సుబేదారి పోలీసుస్టేషన్ జంక్షన్‌లో తీసిన చిత్రమిది.

– న్యూస్‌టుడే, ఆరేపల్లి

కస్తూర్బా జల దిగ్బంధం

విద్యార్థినుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్


వర్షం నీటిలో పాఠశాలకు వస్తున్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిమీన

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ ప్రీతిమీన సందర్శించారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షానికి కుంట వద్ద నిర్మించిన కస్తూర్బా పాఠశాలలోకి నీరు చేరి విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ ప్రీతిమీన స్పందించారు. కస్తూర్బా పాఠశాలను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం ఉన్న గేటుతో భారీగా నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ నిర్మించిన రోడ్డు కూడా నీటి మునిగింది. దక్షిణం వైపు ప్రధాన గేటు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. నీటిమడుగులో నుంచి నడుచుకుంటూ పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్డీవో భాస్కర్‌రావు, డీఈవో నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'రాజధాని'లో వరంగల్ ఆర్పీఎఫ్ ఎస్కార్టు విధులు


ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లను టీఈఈలకు పరిచయం చేస్తున్న సీఐ నర్సింహ

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భద్రత కోసం ఎస్కార్టు విధులు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది శనివారం దిల్లీ నుంచి చెన్నై వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో తొలిసారి విధుల నిర్వహణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైలు వరంగల్‌కు రాగానే ఎస్కార్టు విధులకు హాజరవుతున్న ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్ల వివరాలను టీఈఈలకు ఆర్పీఎఫ్ సీఐ ఉడుగు నర్సింహ పరిచయం చేశారు. ఇకపై రోజూ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో వరంగల్ నుంచి విజయవాడ వరకు అలాగే వరంగల్ నుంచి బల్లార్షా వరకు ఈ రైలులో నలుగురు కానిస్టేబుళ్లు ఎస్కార్టు విధులు నిర్వహిస్తారని సీఐ వివరించారు. ఇటీవల బల్లార్షా ఆవల రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో తలెత్తిన భద్రతాపరమైన లోపాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో వరంగల్ నుంచి సిబ్బందిని కేటాయిస్తున్నామని చెప్పారు.